వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

విశ్వసనీయతకు మారుపేరు

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: 2024 జనవరి 1నుండి ఫిబ్రవరి 14వరకు పంపిణీ కానున్న వై.ఎస్.ఆర్ పింఛను కానుక, వై.ఎస్.ఆర్ ఆసరా, వై.ఎస్.ఆర్ చేయూత కార్యక్రమాల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. గురు వారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతి కార్యక్రమం ఒక ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలని ప్రజా ప్రతినిధులు, అధికారు లకు ఆయన సూచించారు. జనవరి 19న విజయవాడ లో సామాజిక న్యాయానికి ప్రతిరూ పంగా డా. బి.ఆర్.అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహావిష్కరణ ఉత్సవానికి ప్రతి సచివాలయం నుండి 5గురిని ఎంపిక చేసి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. జనవరి 1వ తేదీ నుండి జిల్లాల్లో నిర్వహిం చనున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ప్రతి వారం ప్రతి మండలంలోని ఒక సచివాలయ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై నిత్యం కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవల పట్ల తెలియని వారు ఎవరూ ఉండరాదని సీఎం జగన్మోహ న్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి హాజరైన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, వాసుపల్లి గణేష్‌కు మార్, విశాఖ డెయిరీ మిగతా 2లో

సత్సంకల్పంతో అడుగులేద్దాం...

అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం..

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ తప్పక నిలుస్తుంది

విశాఖ వేదికగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనాలు అందిస్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విశాఖ వేదికగా గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ కన్వెన్షన్ హాలులో ఏర్పాటుమిగతా 2లో

ఎమ్మెల్సీ ఇచ్చినా వెళ్ళారంటే సమాధానం ఆయనే చెప్పాలి

-బీసీలు అనేకమంది వున్నా ... వంశీ సేవలు గుర్తించే ఎమ్మెల్సీ :వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ : పార్టీ నుంచి ఎవరు బయటకు వెళ్లినా వైసీపీకి ఎలాంటి ఇబ్బంది లేదని వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ ఎయిర్ పోర్ట్‌లో గురువారం ఆయన మీడియాతో మాటాడుతూ వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ పదవి అనుభవిస్తూ కూడా రాజీనామా చేసి వెళు న్నారంటే దానికి వారే సమాధానం చెప్పాలన్నారు. విశాఖలో ఎంతో మంది సీనియర్ బీసీ నాయకులు ఉన్నప్పటికీ వారందరినీ కాదని పట్టుబట్టి వంశీకి ఎమ్మెల్సీ పదవి ఇచ్చామన్నారు. ఆయన ఏం ఆశించి వెళ్లారో ఆయన్నే అడగాలని మీడియాకు సూచించారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా మాకు ఏమీ ఇబ్బంది లేదని, ప్రజల ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని కుండ బద్దలు కొట్టారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మా నాయకుడికి తిరుగులేదని వ్యాఖ్యనించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చూసి మళ్లీ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదిస్తారని, ఎక్కడైతే పార్టీ పరిస్థితి బాగోలేదో అక్కడే ఇన్చార్జిలని మార్చామని చెప్పారు. తమ పార్టీ 175 కి 175 సీట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని దానిలో భాగంగానే నియోజక వర్గాల్లో ఈ మార్పులు జరుగుతున్నాయని వివరించారు. ఎక్కడ అయితే అభ్యర్థులను మారుస్తున్నామో అక్కడ ముందు పనిచేసిన నాయకులు సహకరించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారని, జనవరి నెలకి బస్సుయాత్ర ముగింపు దిశగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కోర్ట్ పరిధిలో ఉన్న ఇబ్బందులు వల్ల పరిపాలనా రాజధాని మార్చడం ఆలస్యం మిగతా 2లో

జీవీఎంసీ బడ్జెట్ రూ.5614.22కోట్లు

ఆమోదించిన స్థాయీ సంఘం

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ : మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ సిద్ధమైంది. ఈ మేరకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన గురువారం నిర్వహించిన స్థాయీ సంఘం కూడా ఆమోదించింది. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలో జీవీఎంసీ 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై స్థాయీ సంఘ సభ్యులు, జీవీఎంసీ అధికారులతో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ మిగతా 2లో

అంగన్ వాడీలతో కలసి

జనసేన ఆందోళనలు

-జనవరి 3 తర్వాత ప్రభుత్వం దిగి వచ్చే వరకూ నిరసనలు తర్వాత కలెక్టరేట్‌ల ముట్టడి

-సంఘీభావం తెలిపి కార్యాచరణ ప్రకటించిన జనసేన నేత పంచకర్ల

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ :జనవరి మూడో తేదీ లోపు అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే వారితో కలిసి ప్రభుత్వం దిగివచ్చే వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తూ కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు హెచ్చరించారు. పెందుర్తిలో గురువారం 17వ రోజు అంగన్వాడి నిరసనలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మిగతా 2లో

మీటర్లంటే చాలు..చేయి తడపాల్సిందే..!

-లంచాలు మరిగిన విద్యుత్ ఏఈలు
-ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే
-ఏసీబీ వద్దకు వెళుతున్న కేసులు స్వల్పమే
-వైసీపీ ప్రభుత్వంలో పట్టుబడుతున్న ఏఈలు



విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ :వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విశాఖలో ఎక్కువ మంది విద్యుత్ ఉద్యోగులే ఏసీబీకి పట్టుబడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క విద్యుత్ శాఖ నుంచే ఏటా విద్యుత్ ఇంజనీర్లు పట్టుబడడం ఆ శాఖలో తీవ్ర దుమారం రేపుతోంది. సుధీర్ఘ కాలంగా నాన్ ఐఏఎస్ అధికారులే ఈపీడీసీఎల్‌కు సీఎండీగా ఉండడం ఏఈలకు బాగా కలిసొచ్చింది. ఆపరేషన్స్ ఏఈగా పోస్టింగ్ తెచ్చుకునేందుకు పైరవీలను పెద్ద ఎత్తున చేపట్టి ఆ పోస్టు పట్టిన వెంటనే ఇక ఊరుపై బేరాలకు బయలుదేరేందుకు సిద్దపడిపోతున్నారు. అందుకే గత రెండేళ్లుగా ఈ శాఖలో పట్టుబడిన ఏఈల జాబితా చూస్తే దాదాపు 10 మంది వరకూ ఉందంటే ఏ స్థాయిలో అవినీతికి బరి తెగిస్తున్నారో ఊహించుకోవచ్చు. అర్బన్ రూరల్ అనే తేడా లేకుండా ఇసుక నుంచి కూడా నూనె తీయగల సమర్థులుగా ఈపీడీసీఎల్ ఏఈలు ముద్ర పడ్డారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. రెండు రోజుల క్రితం విశాఖ మహానగరంలోని దొండపర్తి ఏఈ సురేష్ కుమార్ రూ. 60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా బుక్కయ్యారు. కోర్టులో హాజరు పరచగా జనవరి 10వ తేదీ వరకూ రిమాండ్ విధించారు. ఏఈని రిమాండ్ నిమిత్తం గురువారం పోలీసులు జైలుకు తరలించారు.

కనెక్షన్‌కు రూ. 20 వేలా...!

నగరంలోని అక్కయ్యపాలెం కు చెందిన నరవ సూర్య ప్రకాష్, అతని ముగ్గురు సోదరులకు చెందిన నాలుగు ఇళ్ల ప్లాట్లకు సంబంధించి విద్యుత్ మీటర్ల కోసం దొండపర్తి విద్యుత్ కార్యాలయానికి వెళ్లారు. నిబంధనల మేరకు మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. తనిఖీలకు వెళ్లిన దొండపర్తి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్.. అక్కడ ట్రాన్స్ఫార్మర్ వేసుకోవాలని లేదంటే కనెక్షన్ ఇచ్చే అవకాశం లేదన్నారు. అందుకు మిగతా 2లో

టిడిపి ప్రభుత్వం తోనే

రాష్ట్ర అభివృద్ధి

-గిరి శిఖరాలలో బాబు ష్యూరిటి - భవిష్యత్ గ్యారంటీ
-టిడిపి పోలీట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

పాచిపెంట,డిసెంబర్28,మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మండలంలో గల గిరి శిఖర గ్రామాలు రాయి గుడ్డి వలస, భూతాడ వలస, పనుకు వలస, సరాయి వలస, భీమన్న దొర వలస, నంద పలు గిరిజన గ్రామాలలో గురువారం బాబు ష్యూరిటి - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ ఆన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చాము ఆని అన్నారు. టీడీపీ మిగతా 2లో

కనక మహాలక్ష్మి దేవాలయానికి

పోటెత్తిన భక్తులు

ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు

విశాఖపట్నం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్ :విశాఖ వన్ టౌన్ బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి భక్తులకు గురువారం భక్తులు పోటెత్తారు. మార్గశిర మాసంలో మూడో గురువారం సందర్భంగా అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని విశేష పూజలు చేశారు. బుదవారం అర్ధరాత్రి 12.01 గంటల నుంచీ వేదమంత్రముల నడుమ నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభ వంగా శ్రీ అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహిం చాక భక్తులకు మూడవ గురువారం తెల్ల వారుజామున 1.30 గంటలు నుంచి శ్రీ అమ్మ వారి దర్శనాలు కల్పించారు. ఈ పూజలో దేవ స్థానం కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ఏఈఓ మిగతా 2లో

ప్రపంచ పటంలో మూలపేట

-శర వేగంగా జరుగుతున్న పోర్టు నిర్మాణ పనులు
-సీఎం జగన్ కు జన్మజన్మల రుణపడి ఉంటాం
-పోర్టు పనుల పరిశీలన సందర్భంగా ప్రజాప్రతినిధులు

శ్రీకాకుళం/ సంతబొమ్మాళి, డిసెంబర్28, మేజర్‌న్యూస్:ఉత్తరాంధ్రకు ఊతమిచ్చేలా.. దశాబ్దాల వెనుకబాటును పారద్రోలేలా.. ప్రపంచ పటంలో శ్రీకాకుళం జిల్లా మూలపేటకు గుర్తింపు తీసుకొచ్చేలా.. రూ.4,361 కోట్లతో నిర్మాణం జరుపుకుంటున్న పోర్టుతో శ్రీకాకుళం జిల్లా రూపు రేఖలు మారనున్నాయని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి తదితరులు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం మూలపేటలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనులను ప్రజ ాప్రతినిధుల బృందం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, పోర్టు ఇంజినీర్లతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించింది. శర వేగంగా జరుగుతున్న పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింది.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్య మంత్రి కట్టుబడి ఉన్నా రని, ఇక్కడ జరుగుతున్న పనులే అందుకు నిదర్శన మని చెప్పారు. రూ.16వేల కోట్లతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట మిగతా 2లో

హ్యాపీ న్యూ ఇయర్.... బట్.. కండిషన్స్ అప్లై..

నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి నిర్వాహకులకు మార్గదర్శకాలను జారీ- అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., నూతన సంవత్సర వేడుకలలో ప్రజల భద్రత దృష్ట్యా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్: న్యూయర్ రోజు (అర్ధ రాత్రి) ఒంటి గంట వరకు ఈవెంట్‌లు/ కార్యక్ర మాలు నిర్వహించబోవు హోటల్‌లు, క్లబ్‌ల నిర్వాహకులు ముందుగానే అనుమతి మంజూరు కోసం అనకాపల్లి జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి తీసుకోని యెడల చట్టరీత్య చర్యలు తిసుకోనబడును. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ మిగతా 2లో

ప్లాన్ మార్చి.. మరీ భూ ఆక్రమణ

-ప్రభుత్వ స్థలాల్లో దర్జాగా కబ్జా
-నిర్మాణాలకు సిద్ధమైపోతున్న జనసేన నేత
-సహకరిస్తున్న జీవీఎంసి అధికారులు

2 లో

పోటెత్తిన భక్తులు

(మొదటి పేజీ తరువాయి)

తిరుమలేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు మహిళలు,వృద్ధులు,గర్భిణీలు పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడంతో క్యూల్లో ఉన్న భక్తులకు త్రాగునీరు,మజ్జిగ పంపిణీ చేశారు. వృద్ధులు గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధతో టౌన్ కొత్త రోడ్డు నుంచి ఉచిత ఆటోల్లో దేవస్థానంకు చేర్చి శ్రీ అమ్మవారి దర్శనాలు కల్పించారు. క్యూలైన్లు టౌన్ రోడ్డు వరకు వెళ్లినప్పటికీ లైన్లో ఉన్న భక్తులందరికీ నిర్ణిత కాల వ్యవధిలో శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడమైనది.శ్రీ అమ్మవారి దర్శనంనకు విచ్చేయు భక్తుల సౌకార్యార్థం ఆర్.టి.సి.కాంప్లెక్స్ నుంచి ఉచిత బస్సు సర్వీసులను శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవ స్థానంనకు నిరంతరం తిరిగే విధంగా ఏర్పాటు చేశారు. భక్తు లకు ఉచిత వైద్య సేవల కొరకు 3 మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. అలాగే నగరానికి చెందిన పలువురు ప్రముఖులు శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం మార్గశిర మాసోత్సవముల సందర్భముగా శ్రీ అమ్మవారిని దర్శించు కొను భక్తుల రద్దీ దృష్ట్యా భక్తుల సౌకర్యార్థము నెల రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్త రోడ్డు వద్ద గల శ్రీ జగన్నాధ స్వామి వారి ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో బాగముగా గురువారం 5 వేల మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ అమ్మవారి మార్గశిరమాసం ఉత్సవాలలో బాగంగా నెలరోజులు ఆలయ ప్రాంగణంలో వివిధ రకములైన సాంస్కృతిక కార్యక్రమలు జరుగుతున్నాయి.

విశ్వసనీయతకు మారుపేరు

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ ఆదారి ఆనంద్ కుమార్, నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కె.కె.రాజ్, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వ నాథన్, జీవిఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, వి. రామచంద్రరావు, డి.ఆర్.డి.ఎ పి.డి శోభారాణి, జెడ్.పి సిఇఓ ఎం. పోలినాయుడు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త రాజేష్, డి.ఎం.హెచ్.ఓ డా. పి.జగదీశ్వరరావు తదితరులు

జీవీఎంసీ బడ్జెట్ రూ.5614.22కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

2024-25 ఆర్థిక సంవత్సరానికిసవరించిన అంచనా బడ్జెట్‌ను అధికారులు స్థాయి సంఘంలో ప్రవేశ పెట్టారు. ఇందులో స్థాయీ సంఘ సభ్యులు సవరించిన బడ్జెట్‌ను సుదీర్ఘంగా చర్చించి ఆమోదించడమైనదని మేయర్ తెలిపారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా సంగ్రహంగా ప్రారంభ నిల్వ రూ.664.33కోట్లుగా చూపించారు. అదే విధంగా అన్ని పద్దుల క్రింద జమ రూ.4949.89 కోట్లు, ప్రారంభ నిల్వతో కలిపి మొత్తం జమను రూ. 5614.22కోట్లుగా చూపించారు. అన్ని పద్దుల కింద ఖర్చుల్ని రూ.5457.23 కోట్లుగానూ, అదే విధంగా ముగింపు నిల్వను రూ.156.99కోట్లగా ఉందని మేయర్ తెలిపారు. ఈ స్థాయీ సంఘ సమావేశంలో సభ్యులతో పాటు జీవీఎంసీ ప్రధాన ఇంజినీర్ రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళికా అధికారి సురేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రావు, డీసీ (రెవెన్యూ) ఫణిరాం, ఉద్యానవన విభాగా డీడీ దామోదరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసీడీ) పాపునాయుడు, ప్రజా ఆరోగ్య అధికారి (సీఎంవోహెచ్) డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీర్లు, అకౌంట్స్ విభాగ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్ వాడీలతో కలసి
జనసేన ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ 17 రోజులుగా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడాన్ని జనసేన పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. నేను విన్నాను నేను ఉన్నాను అని చెప్పే సీఎం జగన్ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాడని ఆరోపించారు. ఈ విధానాన్ని ఖండిస్తూ అంగన్వాడి తల్లులు అక్క చెల్లెలు 17 రోజులుగా రోడ్డున పడి ఏడుస్తుంటే జాలీ దయ లేకుండా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఒకపక్క క్రీడలు చేసుకుంటూ ఏ బాధ్యత లేని వ్యక్తిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వంలో కూలగొట్టడాలు..పగలగొట్టటాలు...స్థలాలను ఆక్రమించుకొని కబ్జాలు చేయడమే ఈ ప్రభుత్వ పనిగా చెప్పుకొచ్చారు. విశాఖ జిల్లాలో వైసిపి దందాలు మొదటి కృష్ణుడు రెండో కృష్ణుడు లాగా ఇన్చార్జులను మారుస్తూ ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో కొన్నాళ్లు సాయి రెడ్డి దోచుకున్న దాంట్లో జగన్ రెడ్డికి వాటాలు సరిగ్గా అందకపోవడంతో సాయి రెడ్డిని తీసేసి వై వి సుబ్బారెడ్డి నియమించి ముఖ్యమంత్రి దోపిడీలు మొదలుపెట్టారని ఆరోపించారు. మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ అంగన్వాడీ సమస్యలను పట్టించుకోకుండా తిరుగుతూ ఎలాగో మూడు నెలల్లో ప్రభుత్వం పోతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ నాకెందుకులే అనే విధంగా ప్రవర్తించడం కనిపిస్తుందన్నారు. అందుకే ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పేందుకే మీ వెంట మేముంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నేతలు, అంగన్ వాడీ నేతలు పాల్గొన్నారు.

మీటర్లంటే చాలు..చేయి తడపాల్సిందే..!

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారులు సరే అని చెప్పినప్పటికీ ?... మీటర్లు అర్జంట్‌గా మంజూరు చేయాలంటే.. చేయి తడపాల్సిందేనని ఏఈ సురేష్ తెగేసి చెప్పాడు. కస్టమర్ల అవసరాన్ని ఆసరాగా చేసుకొని..రూ. లక్ష కావాలని డిమాండ్ చేయగా 80వేలు ఇస్తామని బేరం కుదుర్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులంతా చర్చించుకున్న తర్వాత అంత మొత్తం లంచం ఇవ్వడం ఇష్టం లేకపోవడంతో బాదితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు.. పక్కా ప్రణాళికతో కాపు కాశారు. అడ్వాన్స్‌గా రూ. 60 వేలు ఇస్తామని బాధితుడి నుంచి ఏఈకి ఫోన్ చేయించారు. ఆఫీస్ దగ్గరైతే అందరికి తెలిసిపోతుందనుకునో.. లేక మరే అనుమానం వచ్చిందో ఏమోగానీ..దొండపర్తి రైల్వే డీఆర్ఎం ఆఫీస్ ప్రవేశ ద్వారం దగ్గర ప్లేస్ సెట్ చేసుకున్నాడు ఏఈ సురేష్ కుమార్. ప్లేస్ విజిట్ పేరుతో.. ప్లాట్ దగ్గరకు వెళ్లి ఇన్స్పెక్షన్ చేసినట్టు నటించాడు. ఆ తర్వాత అక్కడ నుంచి రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్దకు వచ్చేయాలని వినియోగదారునికి సూచించాడు. అక్కడ.. అడ్వాన్స్ గా 60వేలు బాధితుని నుండి లంచంగా తీసుకుంటుండగా.. ఏఈ సురేష్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. ఇలా ఏసీబీకి పట్టుబడ్డ అవినీతి ఇంజనీరింగ్ అధికారుల చిట్టా భారీగానే ఉంది. దొండపర్తి ఏఈ సురేష్ కుమార్ ఒక్కరే కాదని ఆ శాఖలోనే కబుర్లు గుప్పుమంటున్నాయి. ఒక్క విశాఖ నుంచే గత ఏడాది కాలంలో ముగ్గురు ఏఈలు ఏసీబీకి పట్టుబడ్డారు. సాగర్ నగర్, చిట్టి వలస ప్రాంతాల ఏఈలు ఏసీబీకి పట్టుబడిన వారిలో ఉండడం ఆ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. రూరల్ జిల్లా నుంచి వ్యవసాయ విద్యుత్ మీటర్లు జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేస్తూ మరో ఇద్దరు ముగ్గురు ఏసీబీకి అడ్డంగా దొరికిపోయారు. ఇక ఏలూరు, రాజమండ్రి, విజయనగరం, శ్రీకాకుళం సర్కిల్స్‌లో అయితే మరీ దారుణంగా పరిస్థితి ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టిడిపి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పథకాలను తెలియచేస్తూ ప్రజల్లోకి... భవిష్యత్తుకు గ్యారెంటీ...మహాశక్తి... పథకాలు వివరిస్తూఆదబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 - ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలుతల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలుదీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణంయువగళం: 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలుయువగళం నిధి కింద నెలకు రూ.3000అన్నదాత: అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు. రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు బిసిలకు రక్షణ చట్టంపూర్ టు రిచ్:- పేదలను సంపన్నులు చేస్తాం- ఆదాయం రెట్టింపు చేస్తాం..అని వివరిస్తూ కరపత్రాలను ఇంటి ఇంటికి పంచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాము. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు, పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్, కోరిపల్లి సురేష్, పోసర్ల నర్సింగరావు,టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్సంకల్పంతో అడుగులేద్దాం...

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ప్రత్యేక సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని.. ఈ కలను నిజం చేసేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాల్సి ఉందని, అన్ని వర్గాల వారు భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా గవర్నర్ ఉద్ఘాటించారు. అర్హులైన ప్రతి భారతీయుడికీ ఆర్థిక ప్రయోజనాలు అందించటమే వికసిత్ భారత సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లుగా రాబోయే 25 ఏళ్లలో(అమృత కాల) లక్ష్యాలను చేరుకునేందుకు 140 కోట్ల మంది భారతీయులు ప్రణాళికాయుతంగా అడుగులేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అర్హులెవరూ సంక్షేమ, ఆర్థిక ఫలాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పని లేదని, వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఎక్కడిక్కడే సహాయక కేంద్రాలు పెడుతున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం పోషణ్ అభియాన్, దీనదయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన, పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన తదితర పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ, ఆర్థిక ఫలాలు అందాయని తన ప్రసంగంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ గుర్తు చేశారు. పేదలకు మరింత చేరువవటం, వారి అభిప్రాయాలను తెలుసుకోవటం, వారితో మమేకం కావటం, వారి నుంచి నేర్చుకోవటం తదితర ప్రయోజనాలు వికసిత్ భారత్ సంకల్ప యాత్రతో ఒనగూరుతాయని పేర్కొన్నారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభిస్తూ అందరిచేత గవర్నర్ ప్రతిజ్ఞ చేయించారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిత్తశుద్ధి : నగర మేయర్

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని గుర్తు చేశారు. సదుద్దేశంతో తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

విశాఖ నగర అభివృద్ధికి అవిరళ కృషి చేశాం : జీవీఎంసీ కమిషనర్

కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ విశాఖ నగర అభివృద్ధికి అవిరళ కృషి చేశామని జీవీఎంసీ కమిషనర్ ప్రారంభోపాన్యం చేశారు. ఇప్పటి వరకు నగర పరిధిలో అమలు చేసిన పథకాలు, వెచ్చించిన వ్యయం, లబ్ధిపొందిన వారి వివరాలను వివరించారు. పీఎం ఆవాస్ యోజన ద్వారా 24,192 మంది లబ్ధిపొందారని వారికి బ్యాంకు లింకేజీ ద్వారా రూ.311.46 కోట్ల ఆర్థిక ప్రయోజనాలు అందించామన్నారు. 1.18 లక్షల మందికి ఒన్ సెంట్ గృహాలు మంజూరు చేశామని తెలిపారు. అమృత్ మొదటి విడతలో భాగంగా రూ.124.99 కోట్లు, రెండో విడతలో రూ.70.44 కోట్లు వెచ్చించి వివిధ పనులు చేపట్టామని వివరించారు. 315 మంది నిరాశ్రయులు నివసించేందుకు అనువుగా రూ.50 లక్షలతో ఎన్.యు.ఎల్.ఎం. పథకంలో భాగంగా ఎనిమిది షెల్టర్ హౌంలు నిర్మించామని తెలిపారు. పీఎం స్వానిధిలో భాగంగా 23,675 మందికి రూ.26.21 కోట్ల మేర లబ్దిచేకూర్చామని పేర్కొన్నారు. 5.22 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేశామన్నారు. రూ.1000 కోట్లతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు చేపట్టామని వెల్లడించారు. పీఎం పోషణ్, మిషన్ వాత్సల్య ఇతర పథకాల ద్వారా ఎంతోమందికి అండగా నిలిచామని జీవీఎంసీ కమిషనర్ ప్రగతి నివేదికను వివరించారు.

పేదలందరికీ ఆర్థిక ఫలాలు అందాలి : సాల్మన్ ఆరోక్య రాజ్

పేదలందరికీ ఆర్థిక ఫలాలు అందించటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని, వాటన్నింటిపై ప్రజలకు అవగాహన కల్పించటం, అవకాశాలను సృష్టించటం కోసమే కేంద్రం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను చేపడుతోందని కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సాల్మన్ ఆరోక్య రాజ్ పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ యాత్ర ఉద్దేశాలను అర్థం చేసుకొని భాగస్వామ్యం కావాలని, అర్హతల మేరకు పథక ఫలాలు పొందాలని సూచించారు.

అధికారులందరం ప్రత్యేక సంకల్పంతో పని చేస్తాం : జాయింట్ కలెక్టర్

భారత ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్ పిలుపు మేరకు అధికారులందరం వికసిత్ భారత్ సంకల్ప యాత్రంలో భాగస్వామ్యం అవుతామని, అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక సంకల్పంతో పని చేస్తామని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టుల గురించి వివరించారు. జిల్లా ప్రజలు కూడా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో మనస్ఫూర్తిగా భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన పెదజాలారి పేటకు చెందిన దొడ్డి ఆదిలక్ష్మి, మద్దిలపాలెనికి చెందిన సుచిత్ర, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా చికిత్స చేయించుకున్న నానాజీ వారి అభిప్రాయాలను సభలో పంచుకున్నారుఏయూ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన సభలో పాల్గొనడానికి ముందు రాష్ట్ర గవర్నర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ పథకాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించారు. అక్కడ పథకాల వివరాలను పరిశీలించారు. నిర్వాహకుల ద్వారా పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద నెలల చిన్నారికి గవర్నర్ అన్నప్రాసన చేసి ఆశీర్వదించారు. రెండో విడతలో భాగంగా గాజువాక పరిధిలో 10 వేల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి ఏయూ కన్వెన్షన్ హాలు వద్ద మొక్క నాటి శ్రీకారం చుట్టారు. సభా వేదికపై ఉజ్వల పథకంలో లబ్దిపొందిన పలువురు మహిళలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. క్రీడాకారులు దాసరి స్రవంతి, కుసుమంచి తేజేశ్, వెలగలనేటి కిరణ్ కుమార్లను గవర్నర్ చేతుల మీదుగా సత్కరించారుకార్యక్రమంలో ఏయూ ఇన్‌ఛార్జి వీసీ ప్రొ.కె. సమత, స్థానిక కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇచ్చినా వెళ్ళారంటే సమాధానం ఆయనే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అయిందే తప్ప మరేమీ కాదన్నారు. అయితే త్వరలోనే సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖ నుంచి పాలన సాగిస్తారని అందుకు సిద్ధం గా ఉన్నామని చెప్పుకొచ్చారు.

వంశీ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు..!

మంత్రి గుడివాడ అమర్నాథ్...!

వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ వైసిపిని వదిలి వెళ్ళడం ఆత్మహత్య సదృశ్యమేనని మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. విశాఖలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంశీకృష్ణ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీలో ఆయనకు అన్ని పదవులు ఇచ్చి గౌరవించామని, సీఎం జగన్ తనకు ఏ అన్యాయం చేయలేదని వంశీయే చెప్పారని గుర్తుచేశారు. నాకు సీటు ఇచ్చినా ఇవ్వకపోయినా పర్వాలేదు జెండా పట్టుకుని పార్టీ కోసం పాటుపడతానని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వాళ్ళుని సస్పెండ్ చేసామని, వైసిపి లో సీట్లు ఇవ్వడం లేదని వెళ్ళిపోతున్నామని వెళ్ళిన వారు చెప్పారని గుర్తు చేశారు. ఎవ్వరెవ్వరు ఏ పార్టీలో చేరినా వైసీపీకి నష్టం లేదన్నారు. ఎవరైనా కెఏ పాల్ పార్టీ లో చేరవచ్చు మాకేంటి సంబంధమని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మా పార్టీలో ఎవ్వరైనా జాయిన్ అయితే అది మాకు సంబంధం కానీ ఇతర పార్టీల సంగతి తమను అడిగితే ఎలా ప్రశ్నించారు. సీట్లు ఇస్తేనే పని చేస్తాం అనే వాళ్ళు తమ పార్టీలో ఎవరూ లేరని, ఒక వేళ అలాంటి వారు వుంటే వెళ్ళిపోవచ్చునని ప్రకటించారు. పార్టీ మేలు కోరే సీఎం జగన్ మోహన్ రెడ్డి తాజా మార్పులు చేర్పులు చేస్తున్నారన్నారు. నగరంలో త్వరలోనే రంగా విగ్రహాన్ని భారీగా సిఎం చేతులు మీదగా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు.

ప్రపంచ పటంలో మూలపేట

(మొదటి పేజీ తరువాయి)

పనులు జరుగుతున్నాయని, అవి పూర్తయితే ప్రత్యక్షంగా 75వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమ్మానాశ్రయం కూడా పూర్తయితే ఒడిశా, మధ్యప్రదేశ్, చతీష్గడ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ఎగుమతులు, దిగుమతులకు అవకాశం ఉంటుందని, వీటి ద్వారా ఏటా 80 మెట్రిక్ టన్నుల రవాణా లక్ష్యంగా నిర్ణయించామని, తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి, రాష్ట్రానికి ఆదాయం లభిస్తాయని చెప్పారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ మూలపేట పోర్టు పూర్తి చేసి ఇక్కడే ఐదు వేల ఎకరాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో విశాఖ నగరంతో శ్రీకాకుళం పోటీ పడనుందని అన్నారు. ఏవేవో సమస్యలు చూపి ఆటంకాలు సృష్టించడం సులువని, కానీ శాశ్వత పరిష్కారం చూపేది మాత్రం సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఉత్తి ఆంధ్ర అనే వారిని ఇప్పుడు అవే నోళ్ళు ఉత్తమ ఆంధ్ర అంటున్నాయని అన్నారు.పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ఒక ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. పోర్టులు ఉన్న చోట్ల నగరాలు ఏర్పడతాతని తద్వారా అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. ఇక్కడి పోర్టు నాలుగు దశాబ్దాల కల అని సీఎం జగన్ చొరవతో అది శర్వ వేగంగా సాగుతోందని, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేస్తామని చెప్పారు. నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఏమిచ్చినా తక్కువేనని వారి త్యాగం మర్చిపోలేమని చెప్పారు. విశాఖ రాజధాని కల సాకారమైతే ఉత్తరాంధ్ర వెనుక బాటు తనం దూరమవుతుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్,మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 19న పోర్టు పనులను సీఎం శంకు స్థాపన చేశారని శర వేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 193 కిలోమీటర్ల సువిశాల సముద్రతీరం ఉందని పోర్టుతో పాటు, బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, మంచినీళ్ల పేటలో ఫిష్ లాండింగ్ సెంటర్ పూర్తయితే మత్స్యకారుల జీవన స్థితిగతులు పూర్తిగా మారుతాయని చెప్పారు.ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, వరుదు కల్యాణి, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, దువ్వాడ వాణి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, పిరియా సాయిరాజ్, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, పిలక రాజ్యలక్ష్మి, డోల జగన్, పాల వసంత రెడ్డి, మేరుగు అప్పారావు రాజేశ్వరి, ఆరంగి మురళి, బొడ్డేపల్లి మాధురి, జే.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

.....1

రామా నాయుడు రోడ్డు నిర్మాణ పనులకు కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన

విజయనగరం బ్యూరో, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రధాన రహదారి అయిన రామారాయుడు రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఈరోజు శంకుస్థాపన చేశారు. గతంలో ఇరువైపులా రోడ్డు ఉన్న రామారాయుడు రహదారికి ఈ మధ్యన ఒకవైపున రహదారి నిర్మాణాన్ని చేపట్టిగా, ఈరోజు మరోవైపు ఉన్న రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. బుద్ధుడు విగ్రహం నుండి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వరకు ఉన్న రహదారిని నూతనంగా నిర్మించనున్నారు. కోటి 70 లక్షల రూపాయల ఎన్ కేప్ నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కాపుగంటి ప్రకాష్ తదితరులు మాట్లాడుతూ నగరానికి వ్యాపార కూడలిగా ఉన్న రామారాయుడు రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక కృషి చేయడం అభినందనీయమన్నారు. గతంలో రహదారి నిర్మాణానికి నోచుకోక ప్రజలు, వ్యాపారస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఆ పరిస్థితుల నుండి బయటపడే విధంగా ఈమధ్య ఒక వైపున రాదారని నిర్మించగా ఈరోజు మరోవైపు రహదారిని ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. శాసనసభ్యులుగా నగరానికి ఎంత అభివృద్ధి చేయాలో అంతకన్నా ఎక్కువగా చేసి చూపించిన ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. మరోసారి ఆయనను గెలిపించినట్లయితే నగరం రూపురేఖలే పూర్తిగా మారిపోతాయన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు,గవర కార్పొరేషన్ డైరెక్టర్ రుక్మిణి, వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారి శెట్టి లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

ఉత్సాహంగా బట్టివలసలో ఆడుదాం ఆంధ్ర

అరకులోయ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను గిరిజన గ్రామం బట్టివలసలో గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రం అరకులోయకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న మాదల పంచాయతీ, బట్టివలసలో గిరిజన యువ క్రీడాకారుల మధ్య క్రీడా పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు, పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగి.చిన్నారావు, పెదలబుడు ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ యువనేత పాంగి. చిన్నారావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడలకు కనీసం ప్రాముఖ్యత ఇవ్వక పోవడం వల్ల భౌతికంగా, మానసికంగా విద్యార్థులు బలహీనంగా తయారవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్ర వివిధ దశల్లో జరుగుతుందని ఆయన తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడం, ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ఆడుదాంఆంధ్ర కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి తోడ్పాటు అందించ

ఉపమాకలో యువకుడు ఆత్మహత్య

నక్కపల్లి(మేజర్ న్యూస్):మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన పొన్నాడ శివాజీ (21) అనే యువకుడు గురువారం ఉదయం తన ఇంట్లో చీరతో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ విభీషణరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆటో నడపుకుంటూ జీవనం సాగిస్తున్న శివాజీ మద్యానికి బానిసై ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు శివాజీ తండ్రి సత్తిబాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్పడినట్లు నక్కపల్లి ఎస్సై విభూషణరావు తెలిపారు

139వ ఆవిర్భావ కాంగ్రెస్ పార్టీ వేడుకలు

నక్కపల్లి (మేజర్ న్యూస్): నక్కపల్లి లో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మేడేటి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ138 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించి, ఆంగ్లేయులతో అలుపెరుగనిపోరాటం చేసి,భారతీయుల స్వాతంత్ర్య కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దే నని అన్నారు. దేశం లో నెలకొన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ, పరిస్థితులను అధిగమించి, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని దేశం కోసం ప్రాణాలు సైతం తృణ ప్రాయంగా త్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెందుతుందన్నారు..ఈదేశం ప్రపంచ దేశాల సరసన అగ్రగామిగా ఉండడానికి కారణం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే అని పేర్కొన్నారు. దేశాభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మోటర్ యూనియన్ అధ్యక్షులు కర్రి నానాజీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చింతకాయల సింహాద్రి ప్రగడ చక్రి, నీరు అశోక్, బత్తుల రఘు, మొల్లేటి చిన్ని, గంగిశెట్టి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ లు ఆందోళన

అనకాపల్లి, మేజర్ న్యూస్:న్యాయ సమ్మతమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం అంగన్వాడీ లు ఆందోళన చేపట్టారు. తొలుత అనకాపల్లి సీఐటీయూ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్, నాల్గు రోడ్డుల జంక్షన్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ప్రభుత్వ చర్యలు ఎండగడుతూ నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు, ఉమా నారాయణమ్మ, కృష్ణ వేణీ, తనూజా, ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా నాయకులు వి. శ్రీనివాసరావు, అధికసంఖ్యలో అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన,సురేష్ కుమార్ రేవతి దంపతులు

ఆందపురం డిసెంబర్ 28 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామపంచాయతీ నాని , అల్లి,రాజు ఆధ్వర్యంలో బాలగోపాలుడు లారీ ఓనర్ లోడగల సురేష్ కుమార్, రేవతి దంపతులతో పాటు 10మంది నాయకులు భీమిలి ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలోజనసేన తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ,సిద్ధాంతాలు నచ్చి పార్టీలో ,చేరుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, వైస్ ప్రెసిడెంట్ బాలు, నర్సింగరావు, నమ్మి శ్రీను, సూర్య, గొలగాని సన్నీ, ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభంగా గణితం వారికి అర్థమయ్యే భోజనం

అనందపురం,డిసెంబర్ 28 మేజర్ న్యూస్జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆనందపురం పద్మనాభం మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు సబ్జెక్టు కాంప్లెక్స్ ఆర్జేడి జ్యోతి కుమారి జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ సందర్శించి అనంతరం ఉపాధ్యాయలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యపై ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ వారి పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ వారి పురాభివృద్ధికి తోడ్పడవలసిందిగా, అలాగే తల్లిదండ్రులు గౌరవించే విద్యార్థి సమాజాభివృద్ధికి దోహదపడగలరని చెబుతూ ప్రతి విద్యార్థిని తీర్చి దిద్దగల బాధ్యత ఉపాధ్యాయులకు ఉందని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు ఖాళీ సమయాల్లో దగ్గర్లో ఉన్న ప్రాథమిక పాఠశాల వెళ్లి అక్కడ విద్యార్థులకు సులభంగా గణితం వారికి అర్థమయ్యే భోజనం బోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, గంగరాజు రిసోర్స్ పర్సన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పాయకరావుపేట డిసెంబర్ 28 మేజర్ న్యూస్: ఏ.పీ.సి.సి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం పాయకరావుపేటలో ఘనంగా జరిగింది. పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగరవేశారు.అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.దివంగత మాజీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ విగ్రహాలకు,భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ తో పాటు,దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి నారాయణ చక్రవర్తి మాట్లాడుతూ దేశంలో 138 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు.జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ,మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రులుగా దేశ అభివృద్ధికి,ప్రజల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు,నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం,కోటవురట్ల మండల ప్రెసిడెంట్ రాజు, గారా సూర్యరావు, మారుతి బుజ్జి, పెరుమల రమణ, జగన్నాథం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐ ఓపెనర్స్ డైరెక్టర్ డాక్టర్ కుమార్ ఆర్ కె ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

పాయకరావుపేట డిసెంబర్ 28 మేజర్ న్యూస్:పట్టణంలోని చిత్రమందిర్ థియేటర్ వెనుక గల ఐ ఓపెనర్స్ కార్యాలయం వద్ద సంస్థ డైరెక్టర్ డాక్టర్ కుమార్ ఆర్ కె ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా క్రైస్తవ సోదరులు యేసు క్రీస్తుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. యువతీ,యువకులు, క్వయిర్ టీమ్ ప్రత్యేక గీతాలు ఆలపించారు.సందే స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.ఎలక్ట్రికల్ లైటింగ్, బాణా సంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సంధర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు.సెంట్రల్ అమెరికాకు చెందిన డాక్టర్ లూయిస్,రాజమండ్రికి చెందిన రిటైర్డ్ డిఐఎం అజయ్ పాల్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. అడ్డురోడ్డు నుంచి వచ్చిన డాక్టర్ డానియేల్ వాక్య సందేశం అందజేశారు.యేసుక్రీస్తు జననం యొక్క విశిష్టత, ఆవశ్యకతను గూర్చి భోధించారు.ఈ కార్యక్రమంలో ఐ ఓపెనర్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కుమార్ ఆర్ కె,నిర్మల దంపతులు,స్థానిక పాస్టర్ డాక్టర్ కె జాన్ డేవిడ్,సిబ్బంది సతీష్ ,శివ,అయ్యారావు, పండు తదితరులు పాల్గొన్నారు.

రెండు గంటల్లో పోయిన మొబైల్ కనుగొన్న కొత్తకోట ఎస్సై

రావికమతం డిసెంబర్ 28 మేజర్ న్యూస్: పోయిన మొబైల్ ను రెండు గంటల వ్యవధిలోనే కనుగొని బాధితుడుకు అందజేసిన కొత్తకోట ఎస్సై స్పందన పట్ల పలువురు అభినందించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భవాని ప్రసాద్ గురువారం తన స్వగ్రామం అర్జాపురం నుంచి రావికమతం వాహనంపై వస్తుండగా తన మొబైల్ మార్గమధ్యంలో పడిపోయింది . ఈ విషయాన్ని మరొకరీ మొబైల్ సహాయంతో కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు కు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన ఎస్సై అనకాపల్లి జిల్లా పోలీసులు ఐటీ కోర్ విభాగానికి సమాచారం అందించి వారి సహాయంతో పోయిన మొబైల్ ను కనుగొని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భవానీప్రసాద్ కు అందజేశారు . ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఎస్సై చాకచక్యంగా మొబైల్ ను కనుగొనడం పట్ల ఉపాధ్యక్షుడు భవాని ప్రసాద్ తో పాటు పలువురు అభినందించారు.

క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయండి: సర్పంచ్ హరి

దుంబ్రిగుడ, డిసెంబర్ 28 మేజర్ న్యూస్: క్రీడా రంగాల్లో ఇమిడి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రతి ఒక్క యువతి యువత జాతీయస్థాయిలో గుర్తింపు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ తరుణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ద్వారా క్రీడా నైపుణ్యాలను చాటి చెప్పాలని గిరిజన క్రీడాకారుల యువతి యువతకు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఖండ్రుం గ్రామపంచాయతీ సర్పంచ్. కిముడు హరి క్రీడాకారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గురువారం పంచాయితీ కేంద్రమైన కండ్రుమ్ లోని సర్పంచ్ హరి వాలీబాల్ టోర్నీ నిర్వహణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కరచానాలతో స్వాగతం పలికిన సర్పంచ్ మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామస్థాయి నుంచి జిల్లా రాష్ట్ర జాతీయ సయి వరకు ఎదగాలని ఆయన సూచనప్రాయంతో ఉద్భోగట్టించారు. క్రీడాకారులు తమలో ఇమిడి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి పంచాయితీ గొప్పతనాన్ని చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ వార్డు సభ్యులు ముద్దుల కృష్ణ, జన్ని బలరాం, పాంగి లచ్చన్న,పంచాయతీ కార్యదర్శి గొల్లోరి గోవింద్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

ప్రశాంతి నికేతన్ స్కూల్ వ్యవస్థాపకులు దొడ్డి అప్పారావు జయంతి కార్యక్రమం

అనకాపల్లి, మేజర్ న్యూస్: అనకాపల్లి ప్రశాంతి నికేతన్ స్కూల్ ప్రాంగణంలో గురువారం ఆ స్కూల్ వ్యవస్థాపకులు దొడ్డి అప్పారావు మాస్టారు 73 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు, దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ప్రశాంతి నికేతన్ స్కూల్ కరస్పాండెంట్ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పారావు మాస్టారు ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారన్నారు. దొడ్డి అప్పారావు మాస్టారు అటు క్రీడా రంగంలో అనకాపల్లి కి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంతో పాటు ఇటు విద్యారంగంలో కూడా ప్రశాంతి నికేతన్ విద్యాలయాన్ని స్థాపించి ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. అంతే కాకుండా అప్పారావు మాష్టర్ చేపట్టిన సేవా కార్యక్రమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రశాంతి నికేతన్ స్కూల్ కరెస్పాండంట్ డి.వి.శ్రీనివాసరావు, అగనంపూడి ప్రశాంతి నికేతన్ స్కూల్ కరెస్పాండంట్ డి. చంద్రశేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలు ఎక్కువ శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్: జిల్లాలో జరిగే ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కేసులు కూడా ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులలోనే చికిత్స చేయాలన్నారు. కష్టతరమైన కాన్పుకు అవకాశం ఉండే గర్భవతులను ముందుగానే ఆసుపత్రులకు తీసుకురావాలన్నారు. అదే విధంగా స్టాఫ్ నర్స్, ఆశ కార్యకర్తలు వారికి ముందస్తు చికిత్సలను గురించి ముందస్తు జాగ్రత్తలను గూర్చి పూర్తి అవగాహన కలిగించాలన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండే సుఖ ప్రసవాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తగిన చికిత్స పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ యస్.శ్రీనివాసరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, ఆంధ్ర మెడికల్ కాలెజి అస్సిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ యం.యమున, అనకాపల్లి, నర్సీపట్నం, జిల్లా ఆసుపత్రుల సూపరిండెంట్లు, చోడవరం, మునగపాక, నర్సీపట్నం, గోలుగొండ, ఎలమంచిలి ప్రాంతీయ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తగరంపూడిలో విశాఖ డెయిరీకు షాక్

పాల కేంద్రం వద్ద నిండు పాల క్యానులతో రైతుల ఆవేదన

-ఫ్యాట్, పాల రేటు తక్కువ ఇస్తూ మోసం చేస్తున్నారని ఆందోళన -మేము పాలు పొయ్యం అంటూ తిరస్కరణ బాట

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని తగరంపూడి గ్రామంలో విశాఖ డైరీ కు పాడి రైతుల నుంచి గురువారం భారీ షాక్ తగిలింది. పాలు పోసే పాడి రైతులు పాల కేంద్రం వద్ద మేము పాలు వెయ్యిమంటూ ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకి వెళితే... పాడి రైతులు మాట్లాడుతూ తమకు సమీపంలోని అమూల్ పాల డైరీ కంటే లీటరుకు ఎనిమిది రూపాయలు తక్కువ ఇస్తున్నారని, గ్రామానికి చెందిన సుమారు 200 కుటుంబాల రైతులందరూ 20 ఏళ్ళుగా విశాఖ డెయిరీ కు నమ్మకంగా పాలు వేస్తూస్తున్నామన్నారు. ఉదయం 16, సాయంత్రం 16 క్యానుల వరకు మేము వేసే పాలు ఒక రోజుకు 1300 లీటర్ల వరకు విశాఖ డైరీ కు తరలిస్తున్నారని అన్నారు. పాల కేంద్రంలో పాలు తీసుకునే కౌంటర్లో గత కొంత కాలంగా ఫ్యాట్ తక్కువగా నమోదు చేస్తున్నారని, దాని వలన లీటరుకు వచ్చే రేటు కూడా తగ్గుతుందని అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, పాడి రైతులపై అంత చిన్న చూపు పనికిరాదని మండి పడ్డారు. నమ్మకంగా పాడి రైతులందరూ పాలు పోసేవరకు మాత్రమే మీకు విలువ అని, మేము నేటి నుంచి విశాఖ డైరీకు పాలు పోయ్యమని తేల్చి చెప్పారు. విశాఖ డెయిరీ కు తగరంపూడి పాల కేంద్రం వద్ద ఉదయం, సాయంత్రం పాలు వేయకుండా రైతులు ఆందోళన నిర్వహించడంతో విశాఖ డైరీలు భారీ షాక్ తగిలింది. ఇంతటితో ఆగకుండా సమీప గ్రామాలకు ఈ విషయం చేరితే విశాఖ డెయిరీ సంగతి అంతే అంటున్నారు గ్రామ పాడి రైతులు.

17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

పరవాడ , డిసెంబర్ 28, మేజర్ న్యూస్: స్థానికవైసిపి పార్టీ కార్యాలయంలో మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పరవాడ మండల ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు కేక్ కటింగ్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు , యూత్ సభ్యులు, పలువురు పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫ్రైడ్ అవార్డు -2023 పురస్కారం

- జయశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న డా., టైటస్ గొర్లె

దేవరాపల్లి, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) : ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సాహితి కళ సేవా ప్రతిభ పురస్కారాలు ప్రధానోత్సవం - 2023 త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో సంస్థ వ్యవస్థాపకురాలు ఇందిరా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డాబీ బి గౌతమ్ రాజ్,%డ% డాబీ టైటస్ గొర్లె, మాత్యరి కృష్ణంరాజు యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా కొంతమందికి పురస్కారాలు అందజేయడం జరిగింది. భారతదేశం పలు రాష్ట్రాల్లో ఉన్న వివిధ సేవా రంగాల్లో కళాకారులను రచయితలను అవార్డులుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిస్సి మినిస్ట్రీ విశాఖపట్నం వ్యవస్థాపకులు దైవజనులు రెవ డా టైటస్ గొర్లె సంస్థ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా అనాథలకు వికలాంగులకు విధవరాలకు వృద్ధులకు అనేకమైన గిరిజన ,పల్లె ,పట్ను, ప్రాంతాలలో కుల మత అతీతంగా మీరు సేవలను గుర్తించి వారి పలు సేవా కార్యక్రమాలు గుర్తించి ఈ ఫౌండేషన్ వారు నేషనల్ ఫ్రైడ్ -2023 పురస్కారాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతదేశంలో ప్రముఖులందరూ పాల్గొన్నారు. అవార్డు టైటస్ గారికి రావడం పట్ల పలు క్రైస్తవ సంఘాలు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేకమంది హర్షం వ్యక్త పరిచారు.

ఓటరు నమోదుకు గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలి

అనకాపల్లి, మేజర్ న్యూస్:రాష్ట్రంలో 18 ఏళ్ళు నిండిన యువత అందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలనీ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక గవరపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో చేర్పులకు, మార్పులకు కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 17 వరకు గడువు పొడిగించడాన్ని ఆయన స్వాగతించారు. అనకాపల్లి జిల్లాల్లో వేలాది ఓటరు దరఖాస్తులు పెండింగ్ లో ఉండడం దారుణం అన్నారు. వెంటనే పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల అధికారులు పరిష్కారించాలని కోరారు. ఓటరు నమోదుకు గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణ మూర్తి, గొంతిన శ్రీనివాసరావు, తలారి కాశీ నాయుడు, కర్రి బాబీ, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, కలగా సోమేశ్వర రావు, సర్పంచ్ మువ్వల రాము, నైనంశెట్టి రమణరావు, బుద్దిరెడ్డి గంగయ్య, ద్వారపూరెడ్డి సత్తిబాబు, ఉల్లింగల రమేష్, కర్రి దుర్గినాయుడు, ఆంధ్ర ప్రసాద్, మోయ్యా నూకరాజు, పక్కుర్తి సంతోష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనకాపల్లిలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత కాంగ్రెస్ పార్టీ జెండాను ఆ పార్టీ నాయకులు, న్యాయవాది ఐ.ఆర్ గంగాధర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని పునాదుల నుంచి పునఃనిర్మాణం చేసి అగ్రరాజ్యాల సరసన కాంగ్రెస్ నిల్పిందని అన్నారు.నేడు మతోన్మాద బిజెపి నుంచి దేశాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పై ఉందని,ఆ దిశగ నిరంతరం దేశభక్తితో కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు బొడ్డు శ్రీనువాస్ పార్టీ కేడర్ కి తగిన దిశానిర్దేశం చేసారన్నారు. అనంతరం ప్రొఫెసెనల్ కాంగ్రెస్ స్టేట్ లీగల్ కో-ఆర్డినేటర్ అవినాష్ ఇళ్ళ, జిల్లా లీగల్ సెల్ నాయకులు ఐ.వీ.ఎస్. ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు కట్టుమూరి నూక అప్పారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుప్పుడి సంతోష్,అనకాపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఎగ్గాడ భాస్కర్,వీరేశరపు రాంప్రసాద్, కశింకోట మండల కాంగ్రెస్ నాయకులు సనేడ గజ్జాలు,దుద్దు నాయుడు ప్రసంగించారు. ఈ సమావేశానికి అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాసరి సంతోష్ అధ్యక్షత వహించారు. అంతకుముందు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. తదనంతరం పేదలకు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు పోస్టర్ విడుదల

డాక్టర్ గోపాలకృష్ణ

కొత్తవలస(మేజర్‌న్యూస్) మండలం లోని పీహెచ్ సి వియ్యంపేట లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలసి %బాజణజ% ఎల్. సి. డి. సి. కార్యక్రమం లో భాగంగా ఈ నెల 27 నుండి జనవరి 12 వరకు పీహెచ్సి పరిధిలో 8 సచివాలయా లలో 20 టీమ్స్, ఆశ వర్కర్స్, ఏ.

ఎన్. ఎమ్స్ కలసి ఇంటింటికి తిరిగి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం లో సర్వే నిర్వహిస్తారని తెలిపారు. శరీరం పై స్పర్శ లేని రాగి రంగు లో గాని, గోధుమ రంగు లో గాని మచ్చలు ఉంటే కుష్ఠు వ్యాధి గా అనుమానించవచ్చునని తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశ లో గుర్తిస్తే అంగ వైకల్యం రాదని తెలిపారు. కుష్ఠు వ్యాధి గ్రస్తులు పట్ల వివక్ష చూపరాదని తెలిపారు.కుష్ఠు వ్యాధిపై అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు లో ఉచితంగా %వీణు% మందులు లభ్య మవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్. పి. హెచ్. ఈ. ఓ. నరసింహారావు, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

30న మెగా వైద్య శిబిరం: ఏఐటీయూసీ

బొబ్బిలి,డిసెంబర్28(మేజర్‌న్యూస్):ఈనెల 30 వ తేదీన మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు ఎన్ఆర్ ఐ ఆసుపత్రి సీఈఓ శ్రీనివాసన్ తెలియచేసారు. గురువారం స్థానిక హాస్పిటల్

లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ డిసెంబర్ నెలను లివ్యాధుల నివారణ-నిర్ధారణ..చికిత్సలి అనే విషయంపై వివిధ వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 30వ తేది శనివారం మహారాణి పేటలో గంటి ప్రసాదం స్మారక భవనం నందు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియో, ఆర్థో, గైనిక్, పెడియాట్రిక్, డెంటల్, ఆస్తమా, (పల్మా నోలోజి) సంభదిత వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరానికి ఎఐటియుసి బొబ్బిలి పట్టణ శాఖ సహకారం అందిస్తున్నట్లు సెక్రటరీ జనరల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు.ఈసదావకాశాన్ని కార్మికులు,ప్రజలు వినియోగించు కోవలసినదిగా వారు కోరారు.

ఈ నెల 30 న ఉచిత మెగా వైద్యశిబిరం

రేగిడి(మేజర్‌న్యూస్)మండలం ఉంగరాడ మెట్ట వద్ద పాలకొండ విజయ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగుతుందని విజయ హాస్పటల్ ఎం డి దూబ పద్మావతి తెలిపారు.ఈ వైద్య శిబిరం లో గుండెకు సంబంధించిన ఈసీజీ, హెచ్ బీ, షుగర్, బిపి పరీక్షలు,14సంవత్సర లోపు పిల్లలకు హెచ్ బీ తో పాటు మరికొన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు.విజయ హాస్పటల్ లో అత్యవసర సేవలకు, అన్ని రకాల ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

నూతన రైతుభరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి,డిసెంబర్28(మేజర్‌న్యూస్):రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులకు ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు వంటి తదితర సేవలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ

శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం మండలంలోని పారాది గ్రామంలో 23.94 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు సుమారు 20 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్డును ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంకిలి శాంత కుమారి, సర్పంచ్ ప్రతినిధి ఉత్తరవల్లి ధనంజయ,ఎంపీటీసీ అల్లాడ ఉమ, పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఉత్తరవల్లి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, మండల యువజన విభాగ అధ్యక్షుడు నేమాపు వెంకటేష్, వైసీపీ నాయకులు అల్లాడ నగేష్ కుమార్, కనిమేరక సత్యం,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ రాజేశ్వరరావు

బొబ్బిలి,డిసెంబర్ 28 (మేజర్‌న్యూస్):బొబ్బిలి మండలంలోని కోమటిపల్లి పరిధిలోగల శ్రీ కనకమహాలక్ష్మి మోడరన్ రైస్ మిల్‌ను సివిల్ సప్లై డి. టి.తో కలసి తహశీల్దార్ రాజేశ్వరరావు గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సదరు మిల్లు యాజమాన్యమునకు నిర్దిష్టమైన సూచనలు జారీ చేయడం జరిగింది. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వీలైనంత తొందరగా అన్లోడ్ చేయించి, తిరుగు రసీదు ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగినది. రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ధాన్య సేకరణను పూర్తి చేయవలసిందిగా కోరడమైనది. ఇదే సందర్భంగా జగన్నాధపురం లో గల రైతు

భరోస కేంద్రాన్ని సందర్శించి, రైతుల ధాన్యాన్ని ఆర్బికేల ద్వారా మిల్లులకు పంపే క్రమంలో బయోమెట్రిక్ వేసే విధంగా పరిశీలించడం జరిగింది. రైతు కల్లలోకి వెళ్లి ధాన్యం యొక్క తేమశాతాన్ని స్పష్టంగా కొలిచి తెలియజేయ వలసిందిగా అక్కడ ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ ని కోరడమైనది. అక్కడ ఉన్న సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఏ రైతు నుంచి కూడా ఫిర్యాదు రాకుండా దాన్య సేకరణ కావించమని అక్కడున్న అగ్రికల్ అసిస్టెంట్ కి సూచించడం జరిగింది.

ప్రతిభను వెలికి తీసేందుకే గ్రామాల్లో క్రీడలు

పూసపాటిరేగ : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ఆడేందుకు ఉత్సాహం ఉన్నప్పటికీ నిరుపేదల్లో ఆర్థిక స్తోమత లేకపోవడం వలన ప్రతిభ కలిగిన విద్యార్థులు వెనుకబడిపోతున్నారని వారిని ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్ర క్రీడలను నిర్వహిస్తుందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. మండలంలోని కందివలస, రిల్లివలస, వెంపడం సచివాలయాల పరిధిలో ఆంధ్ర క్రీడలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంపీపీ మహంతి కళ్యాణి యువ నాయకుడు ప్రదీప్, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు గత ప్రభుత్వంలో నిర్వహించిన దాఖలాలు లేవని, తాజాగా వైకాపా ప్రభుత్వంలో విద్యార్థులకు కార్పొరేట్ విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలోనూ పండగ వాతావరణం లో ఆంధ్ర క్రీడలను నిర్వహించడం శుభపరిణామన్నారు. గ్రామీణ ప్రాంతాలకు క్రీడలకు సంబంధించిన పరికరాలతో పాటు వారి ప్రతిభను వెలికి తీసేందుకు గ్రామస్థాయి నుంచి అధికారుల సమక్షంలో క్రీడలు నిర్వహించడం వలన ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణిస్తారు అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చంటి రాజు, మహంతి జనార్ధన రావు, సర్పంచులు గణేష్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటగండ్రేడులో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి బొత్స

గుర్ల (మేజర్‌న్యూస్): గుర్ల మండలంలోని కోట గండ్రేడు గ్రామంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణసచివాలయ భవనాన్ని రైతు భరోసా కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని మేనిఫస్టులో ప్రతిపాదించిన అన్ని పథకాలు సుమారు 90% పూర్తయ్యాని ఆయన అన్నారు అదేవిధంగా రానున్న జనవరి ఒకటో తేదీ నుంచి వృద్ధాప్య పెన్షన్ రెండు వేల ఏడు వందల యాభై రుపైలనుండి మూడు

వేల రూపాయిల చేస్తున్నట్టు. ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో సచివాలయ వ్యవస్థ ఉందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ , జెడ్పి సీఈవో రాజ్ కుమార్, పలాస నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కేవీ సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, ఎంపీడీవో కళ్యాణి, ఎమ్మార్వో పద్మావతి, మండల నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, జిల్లా పశుసంవర్ధక చైర్మన్ బెల్లనా బంగారునాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్మూ స్వామి నాయుడు, మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంభంగి

బొబ్బిలి,డిసెంబర్28(మేజర్‌న్యూస్):ఎమ్మెల్యే శంభంగి స్వగ్రామమైన పక్కిలో గురువారం సాయంత్రం గడపగడపకు కార్యక్రమంలో విజయవంతం గా నిర్వహించారు. ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు గ్రామంలో

ని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా జరిగిన లబ్దిని ప్రజలకు తెలియజేశారు.గత ప్రభుత్వం లో పింఛను కావాలంటే గ్రామంలో ఎవరైనా చనిపోతే ఇచ్చేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హత గల వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న విషయాన్ని వివరించారు. రానున్న ఎన్నికల్లో మరల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

వేణుగోపాలనాయుడును కలిసిన మండల యువజన అధ్యక్షుడు

బొబ్బిలి,డిసెంబర్28(మేజర్‌న్యూస్):వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల కొన్ని రోజుల క్రితం మండల యువజన విభాగ అధ్యక్షులును నియమించిన నేపథ్యంలో బొబ్బిలి మండలానికి యువజన విభాగ అధ్యక్షుడిగా నేమాపు వెంకటేష్‌ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన అనుచరులతో కలసి గురువారం భారీ ర్యాలీగా విచ్చేసి ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఆయనను వేణుగోపాల్ నాయుడు అభినందిస్తూ పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని రాబోయే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంకిలి శాంతకుమారి మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, సీతయ్య పేట సర్పంచ్ బోను తిరుపతి వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

పార్వతీపురం

అంగన్వాడీల పోస్ట్ కార్డు ఉద్యమం

పార్వతిపురం రూరల్,డిసెంబర్28(మేజర్‌న్యూస్):తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు తమ ఆవేదంలో పోస్ట్ కార్డు రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. సమ్మెలో భాగమైన 17వ రోజు గురువారం కార్యకర్తలంతా ఉత్తరాలు రాసి ముఖ్యమంత్రి కి

కులు గొర్లి సన్యాసి ,ఇంద్రాలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అనుసరంగా వేతనాలు పెంచాలని ,బకాయి ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని అలాగే ఈ హాజరు రద్దు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. గతంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ ఇచ్చిన హామీలు నేడు ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. సమ్మెను తీవ్రతరం చేసి ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

వైసిపి తీర్థం పుచ్చుకున్న పంచాయతీ నాయకులు

చర్యకు ప్రతిచర్య- ఎమ్మెల్యే జోగారావు

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 28 (మేజర్ న్యూస్): ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే జోగారావు తన వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ పరిధిలో గల అన్ని పంచాయతీలను వైయస్సార్ గూటిలోకి తీసుకొచ్చే ప్రయత్నం ముమ్మరం చేశారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం తో పాటు మున్సిపార్టీ లో ఆ పార్టీ జెండా ఎగురుతున్న సంగతి తెలిసిందే. అయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మరోసారి విజయకేతనం ఉద్దేశంతోనే ఎమ్మెల్యే జోగారావు వ్యూహ ప్రతి వ్యూహాలను రచిస్తూ ముందుకు పోతున్నారు. పార్వతిపురం మండలంలోని గోపాల పురం పంచాయతీలో పూర్తిగా ఆ పంచాయతీ పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ

నాయకులు అందరూ కలసి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వారంతా పార్టీ కండువను కప్పుకున్నారు. ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెంట రమణతోపాటు వార్డు మెంబర్లు వారి వారి కుటుంబ సభ్యులు సుమారు 500 మంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగన్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా అనేకమంది పార్టీలో చేరుతారని, గతంలో కంటే అత్యధిక మెజార్టీతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు .పార్టీని నమ్ముకుని ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడికి సముచిత స్థానం లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల పార్టీ నాయకులు బొంగు రమేష్, బలగ నాగేశ్వరరావు, ఎంపిపి శోభారాణి ఉన్నారు.

పీవీటీజీ సర్వేను వినియోగించుకోవాలి

పీవో కల్పనకుమారి

సీతంపేట డిసెంబర్ 28(మేజర్‌న్యూస్)ప్రధానమంత్రి జన్ మాన్ పథకం కింద చేపడుతున్న పీవీటీజీ సర్వేను పీవీటీజీలందరూ వినియోగించుకోవాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గృహాలను మంజూరు చేస్తుందని, అందుకు సంబం ధించిన సర్వేను గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యం లో జరుగుతుందని, కావున ఇంతకుముందు గృహాలు మంజూరు కానీ వారు, ప్రస్తుతం పూరిళ్లలో నివాసం ఉంటున్నవారు తప్పని సరిగా ఈపీవీటీజీ సర్వేచేయించు కోవాలని తెలిపారు. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామాలకు వచ్చిసర్వేచేపడుతున్నారని, దీనిని వినియో గించుకోవాలని తెలిపారు.

ఒకటవ తేదీ నుండి మూడు వేల పించన్

పార్వతీపురం,డిసెంబర్28: జనవరి ఒకటవ తేదీ నుండి మూడు వేల పించన్ వై యస్ ఆర్ పింఛను కానుకగా అందించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రభుత్వానికి వినబడేలా చెక్కభజన

పార్వతిపురం రూరల్ డిసెంబర్28(మేజర్‌న్యూస్): మున్సిపల్ కార్మికులు తమ పరిష్కరించాలని చేస్తున్న సమ్మెలో భాగంగా గురువారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కార్మికులంతా కలిసి సిఐటియు ఆధ్వర్యంలో చెక్కభజన,

విన బడేలా వారి ఆవేదనను వెలగొచ్చారు.సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకట రమణ ఆధ్వర్యంలో సమ్మె శిబిరం వద్ద భజన పాటలు పాడుతూ, తాళాలు చరుస్తు,డోలక్కుమ్రోగించి వినూత్నంగా నినాదాలు ఇచ్చి నిరశన తెలిపారు. జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు,కార్యదర్శి యమ్మల మన్మదరావు,ఏపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఏసి జిల్లా కన్వినర్ బి.వి.రమణ, ఎఐటీయుసి జిల్లా కన్వినర్ కుమార్ ,జీవ,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మాట్లాడుత మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధాన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్ అందరికీ హెల్త్ అలవెన్స్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. ఈ ఆందోళనలో పారిశుధ్య కార్మికుల సంఘ నాయకుల తో పాటు ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికులు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

ఓఆర్ఓ జే వెంకట్రావు.

పార్వతీపురం డిసెంబర్ 28(మేజర్‌న్యూస్) మాజీ సైనికులు, వితంతు మాజీ సైనికుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా ముందుకు వెళుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత మాజీ సైనికులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా తీసుకున్న నిర్ణయాల మేరకు మాజీ సైనికుల సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలు పై వివరించారు. సంఘ భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం నిర్ణయించిన దారుల మేరకు ఆయా వర్గాలకు 175 నుండి 225 చదరపు గజాల స్థలాన్ని ఇళ్ల నిర్మాణానికి ఇచ్చేందుకు విధి నిర్వహణలో మరణించిన సైనిక కుటుంబాలకు ఉద్యోగ నియమకాల్లో ప్రాధాన్యతతో పాటు ప్రభుత్వ వ్యాపార అంగడీలలో నిర్వహణ అవకాశాలు కేటాయిస్తున్నట్లు శాతం రిజర్వేషన్లు అన్ని ప్రభుత్వ శాఖలలో పోస్టర్ ప్రకారము అమలయ్యేశాతం రిజర్వేషన్లు అన్ని ప్రభుత్వ శాఖలలో రాష్ట్ర ప్రకారము అమలయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆయా కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తే నిబంధనలు మేరకు ఉపకారి వేతనాలను అందిస్తున్నామని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ బోర్డు అధికారి మధ్య కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి షరతులు మేరకు అందించాల్సిన అన్ని సంక్షేమ పథకాలు సత్వరాముల కోసం చర్యలు చేపడుతున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కల్నల్ శ్రీరాములు, జిల్లా పరిశ్రమల అధికారి కరుణాకర్,జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు కోరాడ నారాయణరావు బోటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధులు దూరం

జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 28 (మేజర్ న్యూస్): విద్యతోపాటు నేటి సమాజంలో ప్రబలుతున్న రోగాల పట్ల కూడా అవగాహన ఉండాలని అప్పుడే వాటిని ప్రాథమిక దశలోనే నయం చేయవచ్చని జిల్లా హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ జగన్మోహన్రావు సూచించారు. పట్టణంలో వాసవీ గాయత్రీ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ పి.వి.కె.మణ కుమార్, ప్రిన్సిపాల్ ఎమ్ వివిస్ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన గురువారం కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి, రోగ నిరోధక శక్తి ప్రామాణికమని, కరోనా వంటి వ్యాధులు ఎదుర్కోడంలో ఇది చాలా ఆవశ్యకమని, పౌష్టికాహారం తీసుకుంటూ,ప్రతీ రోజూ తగినంత శారీరక శ్రమ ఉన్నవాళ్లకి రోగనిరోధక వ్యవస్థ బాగుంటుందని అన్నారు. రక్తహీనత వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు వివరిస్తూ కొద్దిపాటి శ్రమకే ఆయాసం రావడం,ఆకలి మందగించటం,కీళ్లు కండరాలు నొప్పులు,చర్మం పాలిపాయినట్లు ఉండటం ఉంటాయని, వీటి నివారణకు క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయాలని,ఐరన్ లభ్యత ఉండే ఆహార పదార్థాలైన మరియు అందుబాటులో ఉన్నవి బెల్లం తో చేసినవి,ఖర్జూరం,ఆకు కూరలు,గ్రుడ్డు మొదలగునవి తీసుకోవాలన్నారు. సీజనల్ గా వచ్చే వ్యాదుల గురించి ఆయన వివరిస్తూ శీతాకాలంలో శ్వాస సంబంధమైన వ్యాదులు సోకే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ, జన సమూహాల్లో ఉండేటప్పుడు మాస్క్ ధరించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని, తద్వారా చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయని, ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ మణికుమార్ తో పాటు ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఉన్నారు.

పోస్టు కార్డులతో అంగన్వాడీల వినూత్న నిరసన

సాలూరు,డిసెంబర్28,మేజర్‌న్యూస్:సాలూరులో గురువారం అంగన్వాడిల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ అధ్వర్యంలో పోస్టు కార్డులతో అంగన్వాడి కార్యకర్తలు వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి ల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుబుల్లి కబురులు చెబుతుంది అని ఆరోపించారు. అంగన్వాడీ లు తమ న్యాయమైన హక్కులు గూర్చి ఒక ప్రక్క పోరాటం చేస్తూంటే ప్రభుత్వం అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని, అలాగే సచివాలయ సిబ్బంది మరియు ప్రభుత్వ అధికారులతో వేదింపుల

దేశాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్.

డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదన రావు

నరసన్నపేట,డిసెంబర్ 28(మేజర్న్యూస్):నరసన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదన రావు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.జాతీయ కాంగ్రెస్ పక్షాన ఆవిష్కరణ చేసి దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమని

భారతదేశానికి స్వాతంత్ర సమపార్జనులోను, అనంతరము దేశాన్ని అభివృద్ధి చేయడంలోనూ కాంగ్రెస్ పార్టీ ఎనలేని సేవ చేసిందని, దేశ ఔన్నత్యాన్ని కాపాడడానికి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, ఎంతో కృషి చేశారని ప్రస్తుత భారతదేశ సమగ్రతకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తున్నారని, బడుగు బలహీనవర్గాలఅభివృద్ధికి నిరంతరము కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చిన డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదన రావు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు.

జీడిపంటకు గిట్టుబాటు ధరపై ప్రభుత్వ స్పష్టమైన ప్రకటన చేయాలి

మందస: జీడి పంటకు గిట్టుబాటు ధరపై ప్రభుత్వ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు వంకల. మాధవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి. భీమారావు అధ్యక్షతన రట్టిలో జరిగిన జీడి రైతుల సమావేశంలో ఆయన ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. కామ్రేడ్ మాధవరావు మాట్లాడుతూ ఆర్.బి.కే ల ద్వారా ప్రభుత్వమే 80 కిలోల జీడి పంటను బస్తాకు 16 వేల

రూపాయలు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి. ప్రభుత్వమే కొనుగోలు చేసి జీడి పరిశ్రమలకు సప్లై చేయాలి. అన్ని విధాలుగా ఆదుకోవాలి. ఈ సంవత్సరం వర్షాలు తక్కువ కావడంతో ఇప్పటివరకు జీడి పూత రాలేదు. జీడి రైతులు సంక్షోభంలో ఉన్నారు. ఎరువులు, పురుగు మందులు పెట్టుబడులు పెరుగుతున్నాయి కాని గిట్టుబాటు ధర రావడంలేదని ఆయన ఆవేదన చెందారు.ప్రభుత్వం విదేశీ జీడి పిక్కలను స్వదేశీ పిక్కలు పూర్తయ్యేంతవరకు దిగుమతికి అనుమతించరాదని స్వదేశీ రైతాంగాన్ని దెబ్బతీస్తున్న విదేశీ జీడిపప్పులపై ఒక సీజనలగా వాటిని విడుదల చేసే దానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మందస మండలం రట్టి, బేతాలపురం, మర్రిపాడు, గ్రామాలలో రైతాంగంతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటరావు, దాలయ్య ,కృష్ణారావు, మోహన్ రావు,భగీరథి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ మేట్లు బాధ్యతలు,విధులు గురించి అవగాహన కలిగివుండాలి

జెడ్పీటిసి,,,,

మక్కువ,డిసెంబర్28(మేజర్న్యూస్)ఉపాధిహామీ పథకం మేట్లు బాధ్యతలు, విధులు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జెడ్పీటిసి మావుడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఇరవై ఒక్క పంచాయతీలకు సంబందించిన 297 మంది మహిళా మేట్లుకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రజలు ఉపాధి హామీ పథకం పనులను

వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న నిర్ధిష్ట వేతనం రూ 272/- లు తగ్గకుండా ప్రతీ ఒక్కరూ అందుకునేలా పనులను కల్పించాలన్నారు.అలాగే యన్ యం యం ఎస్ యాప్ అప్లోడ్ చేయాలని, మస్టర్లలో ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏపీవో మాట్లాడుతూ పూర్తి స్థాయిలో పనులను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మావుడి రంగునాయుడు, ఈఓపిఆర్డి పి దేవకుమార్ ఏపీవో ఎస్ ఈశ్వరమ్మ, జెఈ తెర్లి వెంకటలక్ష్మి, సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు మెడకు ఉరి వేసుకున్నట్లు వినూత్నంగా నిరసన

బాడంగి,డిసెంబర్ 28(మేజర్న్యూస్)స్థానిక మెయిన్ రోడ్డుపైబాడంగి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల బాడంగి తెర్లాం మండలాల అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ అంతా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 17వ రోజు కూడా కొనసాగించారు గురువారం ఈ సమ్మె శిబిరంలో అంగన్వాడి కార్మికులంతా చాలీచాలని జీతాలతో బ్రతుకు బండిని నడపలేమని ప్రభుత్వం జీతాలు పెంచలేదని మెడలోని చీరతో ఉరి వేసుకున్నట్లు మరి కొంతమంది బోరున ఏడుస్తున్నట్లు వినూత్నంగా నిరసన తెలిపారు సిఐటియు నాయకులు బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు కు క్రమేపిని పని భారమును పెంచిందని కానీ పనికి తగ్గ వేతనమును ఇవ్వడం లేదని కావున ప్రభుత్వం తక్షణం స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయిలు కు పెంచాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని తదితర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు.

బిక్షాటన చేసిన ఎస్ ఎస్ ఏ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

-ఐదు నెలలుగా చెల్లించని జీతాలు

-9వ రోజు సమ్మె కొనసాగింపు

శ్రీకాకుళం,డిసెంబర్28(మేజర్న్యూస్):సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ, నినాదాలతో స్థానిక ఎన్జీవో హోమ్ ఆవరణలో ప్రారంభమైన సమ్మె, పాత బస్టాండ్ కూడలి, పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రాంతములో మానవహారంతో గురువారం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ అన్ని విభాగాల ఉద్యోగుల నిరవధిక తొమ్మిదవ రోజు తమ నిరసనను తెలియజేశారు. అనంతరం జేఏసీ అధ్యక్షులు మురళీకృష్ణ, సిఐటియు పి. తేజేశ్వర్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మా నినాదాలు చేరేవరకు ఏకతాటిగా నిరసన కార్యక్రమాలను చేస్తామని, ఇందులో భాగముగా ఈరోజు భిక్షాటన చేస్తూ ఉద్యోగులంతా ఐక్య పోరాటము చేస్తున్నారని, ఐదు నెలలుగా జీతాలు చెల్లించక పోవడం వల్ల మాకు భిక్షాటనే శరణ్యం అని పండగ పూట పస్తులు ఉండవలసిన పరిస్థితి దాపురించిందని,తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి పాదయాత్రలో

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రిగా ఉంటూ మా ఆవేదనలను అర్థం చేసుకొని, మాకు సత్వర న్యాయం అందించే విధంగా చొరవ తీసుకోవాలని జేఏసీ తరఫున అభ్యర్థిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద రోజువారి సమ్మెను కొనసాగిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించి, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమానపనికి సమాన వేతనం, వేతనంతో కూడిన మెడికల్ లీవులు, ఇంటి అద్దె కరువు, భత్యం సౌకర్యం, గ్రాడ్యుటి పది లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, రెగ్యులర్ చేయాలని, ఎంటీఎస్ అమలు, చైల్డ్ కేర్ లీవులు తదితర డిమాండ్లను తక్షణమే అమలుపర చాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి. తవిటి నాయుడు,కోశాధికారి డి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి శ్రీనివాసరావు, యుగంధర్, గిరిధర్ ,రామకృష్ణ, వైకుంఠ రావు, కార్యవర్గ సభ్యులు అరుంధతి చంద్రకళ , విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి: గొండు శంకర్

శ్రీకాకుళం,డిసెంబర్28(మేజర్న్యూస్):సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనము చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు టైం స్కేల్ అమలు చేయాలని వీరి సమస్యలు న్యాయబద్ధమైనవని శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళంలో కలెక్టర్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపిన గొండు శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వున్న కాంటాక్ట్ పద్ధతిని రద్దుచేసి ఫుల్ టైం స్కేల్ ఇవ్వాలని, పది లక్షల వరకు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని, అన్నారు. మెడికల్ లీవులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని లేకుంటే ఉద్యోగులు ఉద్యమం తీవ్రతరం చేస్తారని వారికి సంఘీభావంగా మా వంతు ప్రయత్నం చేస్తామని ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శంకర్ తెలిపారు ఈ సందర్భంగా వారి సంఘీభావం తెలిపారు, వారి ఉద్యమానికి చేయూతనిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, ఉత్తరాంధ్ర కళ్యాణమ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోళ్ళ నాగేంద్ర యాదవ్, ఖైరి మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, మాజీ ఎంపిటిసి ఎండు అమ్మన్నారావు, శిమ్మ శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

కొండ ఫోరంబోకు ప్రభుత్వ భూమి దళితులకు ఇవ్వాలి

-తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

-నిబంధనలకు విరుద్ధంగా సర్వే హద్దుల నివేదికలు

-రిజిస్ట్రేషన్ లో 0.42 1/2 సెంట్లు ఉంటే 0.80 సెంట్లు ఎలా అయ్యింది

-మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, ఐఆర్వోలపై చర్యలకు డిమాండ్

-జనవరి 22 నుండి నిరాహార దీక్షలు

-బాధితులకు అండగా డి.హెచ్.పి.ఎస్., ప్రజా సంఘాలు

కోటబొమ్మాళి,డిసెంబరు28(మేజర్న్యూస్):తప్పుడు సర్వే హద్దుల నివేదికలు ఇచ్చి దళితులపై దాడులకు కారకులైన మండల సర్వేయర్, చిట్టివలస గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని,సమగ్రమైన సర్వే చేసి కొండ ఫోరంబోకు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని దళిత హక్కుల పోరాట సమితి,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోటబొమ్మాళి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు డి.హెచ్.పి.ఎస్. ఆధ్వర్యంలో తులసిపేట దళితులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పాల పోలారావు మాట్లాడుతూ చిట్టివలస రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 198 లో వండాన రాజేశ్వరమ్మ రిజిస్ట్రేషన్ దస్తావేజు నెంబరు 431/1986 ద్వారా 0.42 1/2 సెంట్లు భూమి కొనుగోలు చేసి సాగు చేస్తున్నారని, అటువంటిది 0.89 సెంట్లు భూమికి ఎలా సర్వే హద్దులు నిర్ణయిస్తారని ప్రశ్నించారు.

నెం.196లో 0.37 1/2 సెంట్లు భూమి ఆక్రమణదారులకు ధారాదత్తం చేయుటకు క్రింది సాయి సిబ్బంది తప్పుడు నివేదికకు అందిస్తే ఎటువంటి డాక్యుమెంట్స్ పరిశీలించకుండా హద్దులు నిర్ణయిస్తూ ఎండార్స్ మెంట్ ఎలా మండల తహశీల్దార్ కార్యాలయ అధికారులు ఎలా జారీ చేశారని అన్నారు.తనకు సంబంధం లేని కొండ ఫోరంబోకు ప్రభుత్వ భూమిలో ఉన్న దళితుల పందులు షెడ్లు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.తులసిపేట దళితులకు జరిగిన అన్యాయంపై డిసెంబరు4వ తేదీన సబ్ కలక్టర్ టెక్కలి వారికి పిర్యాదు చేసిన ఇరవై రోజులు గడిచిన రెవెన్యూ అధికారులు స్పందించక పోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.ఈ విషయంలో అధికారులు స్పందించి సమగ్రమైన దర్యాప్తు చేసి,తప్పుడు నివేదికలు ఇచ్చిన మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కొండ ఫోరంబోకు స్థలాన్ని కాపాడాలని, అక్రమంగా తొలగించిన పందుల షెడ్లు నిర్మించి దళితులకు అప్పగించాలని, మండల తహశీల్దార్ కార్యాలయం అధికారులు జారీ చేసిన యఫ్.ఆర్. నెం.11/2023 తేది.01.11.2023 ను తక్షణమే రద్దు చేయాలని,లేకుంటే జనవరి22,2024 నుండి న్యాయం జరిగే వరకూ మండల తహశీల్దార్ కార్యాలయం కోటబొమ్మాళి ముందు రిలే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.మూలపేట పోర్టు పరిశీలనకు ప్రజా ప్రతినిధులతో అధికారులు వెళ్లినందున కార్యాలయంలో ఉన్న సిబ్బందికి పిర్యాదు అందించారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు చిట్టి సింహాచలం, పంచాల శ్రీను, బమ్మిడి వేణుగోపాలు,దళిత సంఘాల ప్రతినిధి జీ.చిరంజీవులు,తులసిపేట దళితులు పాల్గొన్నారు.

ఆరంభం అదిరింది ఆడుదాం ఆంధ్రా

-మంచి క్రీడా కారులను వెలికితీసే ప్రయత్నమే

-సర్పంచ్ ప్రతినిధి, జేసియస్ కన్వీనర్ జయరాం

నందిగాం(మేజర్న్యూస్):ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం నందిగాం సచివాలయం పరిధిలో నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరైన నందిగాం మండల జే సి యస్ కన్వీనర్ మరియు నందిగాం మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి జడ్యాడ.జయరామ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువకులకు చదువుతో పాటు క్రీడా స్ఫూర్తి కూడా వుండాలి. అప్పుడే మీలో శరీర దారుఢ్యంతో పాటు మానసిక దారుఢ్యం పెరుగుతుంది. ముఖ్యంగా ఈ ఆడుదాం ఆంధ్ర అనే కార్యమాన్ని మన [illegible] పల్లెలలో వున్న మంచి క్రీడా కారులను దేశానికి పరిచయం చేయటం ఆయన ముఖ్య ఉద్యేశము. అంటే మట్టిలో ఉన్న మాణిక్యంను వెలికితీసే ప్రయత్నమే ఈ ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్యేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలోసచివాలయ కన్వీనర్ మోహన్ రావు , విద్యా కమిటీ చైర్మన్ బుజ్జి, యువనాయకులు ఉత్తమ్ కుమార్, పిట్ట స్వామి, సచివాలయం స్టాఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శిశు సంక్షేమ జిల్లా ప్రాజక్టు డైరక్టర్ సూచనలు తిరస్కరించిన అంగన్వాడీలు

స్వయం సహాయక సంఘాల ద్వారా వంట చేయించి పిల్లల కు పెట్టండి

కొత్తూరు,డిశంబర్27(మేజర్న్యూస్) సమ్మె విరమించి విధుల్లో చేరాలని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమం మరియు సాధికారిత అధికారిణి బి శాంతిశ్రీ చేసిన విజ్ఞప్తిని అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు తిరస్కరించారు.గురువారం ఆమె కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ నుసందర్శించారు. జనవరి 20 తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించారనిబేశరతు గా విధుల్లో చేరి ఆందోళన చేసుకోవాలనిపి డి శాంతి శ్రీ చేసిన సూచనలను అంగన్వాడీ ప్రతినిధులు అంగీకరించ లేదు. రాష్ట్ర యూనియన్పిలుపు మేరకు సమ్మె చేస్తున్నామని అంగన్వాడీప్రతినిధులు తిరస్కరించారు. పి డి శాంతి శ్రీ సూచనలు అంగీకరించేది లేదని సంఘం ప్రతినిధులుతేల్చిచెప్పేరు.తమ డిమాండ్లు ప్రభుత్వం అంగీకరించే వరకు విరమించే ప్రసక్తి లేదని సంఘం ప్రతినిధులువెల్లడించారు. అంతకు ముందు కార్యాలయం లోఐసిడియస్ పిఓ, మరియు సూపర్ వైజర్లతో నిర్వహించిన సమావే

శంలో ఆమె మాట్లాడుతూయం యల్ యస్ పాయింట్ ప్రతీ అంగన్వాడీ కేంద్రానికి ష్టాక్ వెల్లినట్లు సూపర్ వైజర్లు, పి ఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1వ పేస్ లోబియ్యం, పప్పు,ఆయిల్, ఎగ్స్, మిల్క్ టెక్ హోమ్రేషన్ గా అందజేయాలని, 4వ తేదికి కేంద్రాలకు రేషన్ అందించాలని అన్నారు. స్కూల్ పరిది లోఉన్న అంగన్వాడీ కేంద్రాలకు సంభంధిత హెచ్ యంతో మాట్లాడి ప్రతిరోజు స్నాప్ పీడింగ్ అందించాలని అన్నారు. స్కూల్ బయట ఉన్న పిల్లలకు యస్ ఎచ్ జి సభ్యుల తో వంట చేయించి పిల్లలకు పెట్టాలనిపి డి శాంతి శ్రీ ఆదేశించారు. అంగన్వాడీ వర్కర్స్మరియు హెల్పర్స్ నిరవధిక సమ్మె పదహారు రోజులుగడుస్తున్న ఆరు లోపు పిల్లలకు పౌష్టి కారం పెట్టడానికి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ విఫలమైందన్నఆరోపణలు విన్పిస్తున్నాయి. స్కూల్ పరిధిలో పిల్లలకు పౌష్టికాహారం అందించ డానికి జిల్లా స్త్రీ సంక్షేమశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లో నిర్లక్ష్యంవహిస్తోందని ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలు తీవ్ర స్థాయిలో విన్పిస్తున్నాయి.

క్షేత్రస్థాయిలో మేట్లే కీలకం-ఉపాధి హామీ ఎపిడి

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 28 (మేజర్ న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో మేట్లు కీలకమని ఉపాధి హామీ ఏపిడి చంద్రరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో మేట్లకు గురువారం ఒకరోజు శిక్షణ తరగతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏ విధంగా వేతనదారులతో ఉండాలి పనులను ఎలా చేపట్టాలి అన్నదానిపై అవగాహన కల్పించారు.మేట్లు అందరూ కూడా , ముందస్తు కొలతల పైన, మొబైల్ ద్వారా %చీవీమీ% హాజరు పంపించడం పైన, మస్తెర్ పై హజరు సంక్రమంగ నిర్వహణ విధి విధానాల పైన పూర్తిస్థాయిలో అవగాహన పరుచుకొని, రానున్న రోజులలో మరింతగా సగటు వేతనం రోజుకి 272 రూపాయలు వచ్చేటట్లు వేతనదారులతో పని చేయించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని పలు పంచాయతీల మీటింగ్ తో పాటు %బా%. కూర్మా రావు %యవ% , , సంబంధిత క్షేత్ర మరియు సాంకేతి సహయకులుకులు బెర్ ఫుట్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులు మరో రెండు రోజులపాటు జరుగునున్నాయని ఏపీవో నాగలక్ష్మి తెలిపారు.

17వ సూర్య శ్రీకాకుళం

వారి నేత్రాలు సజీవం"

శ్రీకాకుళం,డిసెంబర్28(మేజర్న్యూస్):శ్రీకాకుళం పట్టణం, అరసవిల్లి ప్రాంతమునకు చెందిన అరుగుల వరహాలమ్మ, వయస్సు 85 సంవత్సరాలు, సాదారణ మరణం మరియు గవర వీధికి చెందిన మాచెర్ల గౌరి శంకర్, 46 సంవత్సరములు గుండెపోటు తో మృతి చెందినారు మరణానంతరం కూడా మరో ఇద్దరికీ చూపునివాలని ఆలోచనతో వారి కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్ మోహన్ రావు గారికి తెలియజేసినారు. వారి అంగీకారంతో మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా కార్నియన్లు సేకరించి ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రం, విశాఖపట్నం వారు నిర్వహిస్తున్న కేంద్రమునకు అందించడం జరిగినది. నేత్రదానం చేసిన దాత కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ.పి.జగన్మోహన్ రావు గారు అభినందించారు. ఈ కార్యక్రమములో నేత్ర సాంకేతిక నిపుణురాలు సుజాత (7842699321), పవన్ కుమార్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డులతో నిరసన

17వ రోజు సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు.

నరసన్నపేట,డిసెంబర్28(మేజర్న్యూస్):ఆం.ప్ర అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఇచ్చిన పిలుపు మేరకు జరుగుతున్న నిరవధిక సమ్మెలో 17 వ రోజున ముఖ్యమంత్రికి తమ సమస్యలు పరిష్క రించమని వర్కర్లు, హెల్పర్లు పోస్టుకార్డులపై లేఖలు రాసారు. ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించాలని మడమ తిప్పను మాట

తప్పను అనే మాటను మడమ తిప్పకుండా అమలు చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈమేరకు సమ్మె శిబిరం వద్ద రాసిన పోస్టు కార్డులు ప్రదర్శిస్తూ స్థానిక పోస్టు ఆఫీస్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం పోస్టు బాక్సులో తాము రాసిన లేఖలు ముఖ్యమంత్రికి పోస్టు చేసారు. తమ సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడతామని, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే పోరాటం ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు ఎమ్. జయలక్ష్మి, నరసన్నపేట ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి. సరోజిని, పి. భాగ్యలక్ష్మి కమిటీ సభ్యులు పి. రోహిణి, డి. సులోచన, అమరావతి, రాజులు, పార్వతి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ పథకం 25లక్షలకు పెరిగిందని ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఐటిడిఎ పీవో కల్పనకుమారి

సీతంపేట,డిసెంబర్28(మేజర్న్యూస్)ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వచ్చే లబ్ధి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అందాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం ఐటిడిఎ పరిధిలోగల పీహెచ్ సీ వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం పెంచిందని, దీనిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు, గ్రామాల్లోని

ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.చాలా గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన లేదని, కాబట్టి అలాంటివారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య శ్రీ సేవలు అందించే ప్రయివేట్ ఆసుపత్రుల సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఆరోగ్య మిత్రల సమాచారం ఆసుపత్రుల వద్ద ప్రదర్శించాలని అన్నారు. రోగులు ఆసుపత్రిలో జాయిన్ అయిన వెంటనే ఆరోగ్య శ్రీ పథకం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆరోగ్య శ్రీ పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. అప్పారావు, శ్రీకాకుళం ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ రావు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి బాబా వారికి పాలాభిషేకం నిర్వహించిన భక్తులు

రామభద్రపురం(మేజర్న్యూస్):మండల కేంద్రంలో ఉన్న సాయిబాబా ఆలయంలో మార్గశిరం గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి పాలాభిషేకం నిర్వహించారు ఆలయ పురోహితులు సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం

చారు ఈ నిర్వహణలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ కమిటీ చైర్మన్ చొక్కాపు లక్షణరావు ఆధ్వర్యంలో 1500కి మహా అన్నదాని కార్యక్రమం నిర్వహించారు చుట్టుపక్క గ్రామాల మహి ళ్ల అధిక సంఖ్యలో వస్సరుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీరా పు సింహాచలం గొర్ల అప్పలనాయుడు దాసరి శ్రీను మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం పనులు చేయించాలి

రేగిడి(మేజర్న్యూస్)జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులను మేట్ లు ప్రణాళిక ప్రకారం చేయించాలని ఏపిఓ ఎస్ హరినాథ్ తెలిపారు. గురువ

స్కూల్,కాలేజీ బస్ లు అనుమతులపై రవాణా శాఖ అధికారులు పూర్తి దృష్టి నిలపాలి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్.

విశాఖపట్నం,డిసెంబర్ 28 మేజర్ న్యూస్ ::ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలు,ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల రాక పోకలు నిర్వహించే అన్ని బస్ లు,ఆటోలు అనుమతులు,నిర్వహణపై పూర్తి దృష్టి నిలపాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం ఆదేశాలు జారీ చేశారు. గురువారం విశాఖ పర్యటనలో ఉన్న వీరు మాధవధార డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి.సి.రాజరత్నం నేతృత్వాన ఆయన కార్యాలయంలో రవాణా శాఖాధికారులు,విద్యా శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల అధికారులతో "స్కూల్,ఇంటర్మీడియట్ కాలేజీలు బస్ లు,ఆటోలు నిర్వహణలో భద్రత చర్యలు"పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్షలో పాల్గొన్న కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు సీతారాం లు విశాఖ జిల్లాలో ఎన్ని ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు బస్ లు,ఆటోలు వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు,వాటి సంఖ్య ఎంత,వాటి నిర్వహణ,భద్రత చర్యలుపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారు,సామర్థ్యానికి మించి విద్యార్థులను నడిపే బస్ లపై,ఆటోలపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు,ఆయా స్కూళ్లు,కాలేజీల వివరాలు అడిగి తీసుకున్నారు,1098 చైల్డ్ లైన్,పోలీసు టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శిస్తున్నారా, బస్ ల్లో అగ్ని మాపక యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగిస్తున్నారా,బస్ డ్రైవర్లు నిర్ధారిత 60 ఏళ్లు వయస్సు నిబంధనలు పాటిస్తున్నారా,విద్యార్హతలు,రూట్ మ్యాప్ లపై పూర్తి సమాచారం కల్గి

ఉన్నారా,పాత బస్ ల స్థానంలో కొత్త బస్ లు వినియోగంపై ఆయా యాజమాన్యాలకు ఎటువంటి సూచనలు చేస్తున్నారు,పాటించని వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు,2024-2025 విద్యా సంవత్సరం మొదటిలో ఆయా యాజమాన్యాలతో అవహాన సదస్సులు,సమావేశాలు నిర్వహణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు,నిర్ధారిత లైన్లలో ప్రయాణించేలా పోలీసు శాఖ సమన్వయంతో ఎటువంటి అవగాహన కార్యక్రఫస్ట్ ఎయిడ్ బాక్సులు పైన ఆరా తీశారు,బస్ లు,ఆటోల్లో గమ్య స్థానాలకు నగర రోడ్లపై ప్రయాణం చేసేటపుడు నిర్దేశిత స్పీడ్ నియంత్రణపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు,విద్యార్థుల చిరునామాల మార్పులో లోపాలుంటే సత్వరమే తీర్చిదిద్దేందుకు ప్రణాళికా యుత చర్యలు పై ఆరా తీశారు అనంతరం అప్పారావు,సీతారాం లు మాట్లాడుతూ ఈ బస్ లు నిర్వహించే యాజమాన్యాలు నిర్దిష్ట విధానం కల్గి ఉండేలా రాష్ట్ర రవాణాశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసేందుకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు,రాష్ట్రంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రత ప్రమాణాలుతో కూడిన సురక్షిత ప్రయాణమే రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ధ్యేయమన్నారు,బాలల హక్కుల పరిరక్షణకు విఘాతం కలిగించే అంశాలుంటే %ఖజూంఎజూఎతీ2018ఏస్త్రమ్ఖిఅశ్రీ.ఎశీఎ% దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి.సి.రాజరత్నం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సూచనలు,విద్యాశాఖ,పోలీసు శాఖల సమన్వయంతో స్కూల్,కాలేజీ యాజమాన్యాలతో,ఆటో డ్రైవర్లు యూనియన్లు తో వివిధ అవగాహనా కార్యక్రమాలు చేపట్టి పిల్లలకు ఎటువంటి రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళతామని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు ఎం. రజని,ట్రాఫిక్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మళ్ళ అప్పారావు,గోపాల పట్నం మండల విద్యాశాఖాధికారి డి.దివాకర్,జిల్లా బాలల సంరక్షణ విభాగం పి.ఓ.ఎన్. ఐ.సి.మమత,రవాణా శాఖాధికారులు ఆర్.సి.హెచ్.శ్రీనివాస్, ఐ.మాధవి,ఎస్.శిరీష దేవి, ఎం.బుచ్చిరాజు,జి.సత్యం నాయుడు,ఏ.ఎస్.గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆరిలోవలో పారిశుద్ధ కార్మికులు నిరసన

- మద్దతు తెలిపిన తెలుగు యువత అధ్యక్షులు బాలస్వామి

ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్న్యూస్:జీఎంసీ పారిశుద్ధ కార్మికుల సమ్మె గత మూడు రోజులుగా జోన్ 2 పరిధి, ఆరిలోవ డంపింగ్ యార్డ్ వద్ద 9,10,11,12,13, వార్డు కార్మికులు వంట వార్పు చేసుకొని నిరసన తెలియజేశారు . కార్మికులకు మద్దతుగా విశాఖ తూర్పు క్లస్టర్ 1 ఇంచార్జి 13 వ వార్డు తెలుగుయువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి రైస్ బ్యాగ్, వాటర్ బాటిల్స్, ప్లాట్స్ సాయం చేశారు. ఈ కార్యక్రమం లో 13వ వార్డు టీడీపీ ఉపాధ్యక్షులు ఓశెట్టి గురుమూర్తి , నెల్లి అప్పారావు , ఓశెట్టి పైడిరాజు , రమేష్ , సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ఆరిలోవలో బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ

- వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు

ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ : విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 11వ వార్డు ప్రియదర్శన్ కాలనీ బూత్ నెంబర్ -43 లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డు కార్యదర్శి ఆబోతుల అప్పలనాయుడు, యూనిట్ ఇంఛార్జిలు ఎం. కృష్ణంరాజు, మూది అప్పారావు, బూత్ కన్వీనర్లు చందక లలిత, కొల్లి ఎర్రాజీ రావు, రేఖా జ్యోతి, రావడం జయ, పాల్గొన్నారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళ

భీమునిపట్నం రూరల్, డిసెంబర్28, మేజర్ న్యూస్ : మండలంలోని చెరుకు పల్లి అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యువతీయువకులు ఉద్దేశించి వై. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో నే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశ్యం తో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్ మెళాను ఏర్పాటు చేసారనీ అన్నారు. ఇది వరకు అయితే జాబ్ ల కోసం ప్రతీ ఒక్కరూ బయటకు వెళ్లి ఇబ్బందులు పడేవారనీ,కానీ ఇప్పుడు అవంతి శ్రీనివాస్ చొరవతో మీ కాళ్ళు దగ్గర ఆయన కళాశాల లో అవంతి శ్రీను ఈ జాబ్ మెళా ను నిర్వహించారనీ అన్నారు.విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు కోలా.గురువులు మాట్లాడుతూ .ప్రతీ విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో ఈ జాబ్ మేళాను ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసారనీ చెప్పారు.అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ అన్నారు. భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ,అవంతి విద్యా సంస్థలు చైర్మన్ అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ .జాబ్ మేళా ను ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని తెలిపారు. పది ,ఇంటర్,డిగ్రీ తో పాటు డిప్లొమా,బిటెక్ వాళ్ళకు సైతం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూ అంటే భయపడవద్దనీ,ధైర్యంగా ఉండి చక్కగా ఎదుర్కోవాలన్నారు. వైకాపా హయాంలో సుమారు 6 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వమనీ తెలిపారు. విద్యార్థులు చదువు కుని ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో జగన్మోహన్ రెడ్డి జాబ్ మేళా లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జీవితం ఒక ప్రవహించే నది అనీ అన్నారు.32 కంపెనీల నుంచి అధికారులు వచ్చారనీ తెలిపారు. రెండు రోజుల పాటు ఈ జాబ్ మేళా ఉంటుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కష్టపడి చదివితే జగన్మోహన్ రెడ్డి హయాంలో తప్పక ఉద్యోగాలు ఇచ్చేవిధంగా ఆయన చూస్తారనీ అన్నారు. ఈ కార్యక్రమం లో భీమిలి ఆర్డీవో ఎస్.భాస్కర్ రెడ్డి, నాయకులు అక్రమాని రామునాయుడు, సుంకరి గిరిబాబు, భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్స్, అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

11వ సెషన్‌ను మాక్ పార్లమెంట్ నిర్వహణ

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నగర మేయర్

విశాఖపట్నం,డిసెంబర్ 28 మేజర్ న్యూస్ :-దేశ ఆర్థిక పరిస్థితికి దేశ భద్రతకు ప్రతి విద్యార్థి భారత రాజకీయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా విద్యార్థులచే సామాజిక శాస్త్రాల వి టీవీభాగం 2023న క్యాంపస్ మెయిన్ గ్రౌండ్స్‌లో 'మాక్ పార్లమెంట్ 11వ సెషన్‌ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితికి దేశ భద్రతకు ప్రతి విద్యార్థి భారత రాజకీయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారుస్వర్ణోత్సవం సందర్భంగా డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల సామాజిక శాస్త్రాల వి టీవీభాగం 2023 క్యాంపస్ మెయిన్ గ్రౌండ్స్‌లో 'మాక్ పార్లమెంట్' 11వ సెషన్‌ను అద్భుతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి %దీూ ××× % సంవత్సరం విద్యార్థిని %ణ%. శ్రీనిధి స్పీకర్‌గా మరియు %దీూ ×× % సంవత్సరం విద్యార్థిని %ఖ%. కుసుమ డిప్యూటీ స్పీకర్‌గా అధ్యక్షత వహించి అద్దతంగా పాత్ర పోషించారని తెలిపారు. అలాగే %వీ%. రుక్సార్ బేగం, %దీూ ××× % సంవత్సరం విద్యార్థి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అధికార పార్టీకి నాయకత్వం వహించగా, ప్రతిపక్ష పార్టీలు డెమోక్రటిక్ పార్టీని %వీ%. నికిత, %దీూ ××× % సంవత్సరంబీ సోషలిస్ట్ పార్టీని %దీ%. జగదీష్, %దీూ ××× % సంవత్సరంబీ కన్జర్వేటివ్ పార్టీని కె.వి. సాత్విక్, %దీూ ××× % సంవత్సరంబీ కమ్యూనిస్ట్ పార్టీని %ఒ%. హర్ష శాంతి చంద్ర, %దీూ ××× % సంవత్సరం విద్యార్థులు ముందుకి నడిపించారు. అధికార పార్టీ చంద్రయాన్-%××× % విజయాన్ని ప్రశంసించడంతో సెషన్ ప్రారంభమైంది, తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ మరియు దేశంలోని వివిధ అంశాలపై చిన్న చర్చ జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయంలోని అంశాలు:

1. మహిళా రిజర్వేషన్ బిల్లు
2. ఎలక్ట్రిక్ వాహనాలు3. భారతదేశ ఎక్స్రైజ్ పాలసీ4. రాష్ట్ర రుణ సమస5. 2026. గ్లోబల్ హంగ్రీ ఇండెక్స్7. రాష్ట్ర విభజన8. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘ9. భారతదేశం-కెనడా సంబంధాలు10. భారతదేశంలో ద్వితీయ భాష11. స్టాట్యూ ఆఫ్ యూనిటీ12. మరియు జీరో అవర్ అంశాలు:1. నిరుద్యోగం2. ఆర్టికల్ 3703. పర్యాటకం4. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా5. ప్రకృతి వైపరీత్యాలు6. రైల్వేల ప్రైవేటీకరణ7. ఖేలో ఇండియా8. ఆన్‌లైన్ షాపింగ్9. యొక్క బిలు10. మందులలో స్థిర మోతాదు కలయికమణిపూర్ అల్లర్లపై లఘు చర్చతో సెషన్ ముగింపు అయిందన్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుల్లయ్య కళాశాల పూర్వ విద్యార్థులు, మాజీ ఎమ్మెల్యే టి. విజయ కుమార్, యుజి అండ్ పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ జిఎస్‌కె చక్రవర్తి, యుజి అండ్ పిజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌విహెచ్ శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

వైసీపీ కార్యకర్తకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ : జవీఎంసీ 12వ వార్డు వైఎస్సార్సీపీ సీనియర్ మహిళా నాయకురాలు కొండమ్మ తనయుడు హరీష్ అనారోగ్యం కారణంగా స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త ఏం. వి. వి. సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ రెండు లక్షల రూపాయలు చెక్ అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోహిణి మాట్లాడుతూ కార్యకర్త కష్టం లో ఉన్నారు అంటే ఆదుకునే నాయకుడు మన నేత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ , వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందా రెడ్డి , కన్నేటి సుబ్బా రెడ్డి , వైసిపి నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు బోని శివరామకృష్ణ , మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజు బాబు, బొండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

13 వ వార్డు లో ఎమ్మెల్యే వెలగపూడి, భరత్ పర్యటన

ఆరిలోవ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ : విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అధ్యర్యంలో ఆరిలోవ శివాజీ నగర్ - 2, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ భరత్ పాల్గొని ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు పొత్ర కొండ ధర్మారావు, వార్డ్ క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి, యూనిట్ ఇంచార్జి వడిసేల శ్రీనివాసరావు, కరణం సంజీవిరావు, ఓశెట్టి గురుమూర్తి, గుంజ శ్రీనివాసరావు, డోలా బైరువుడు,మణి, కళ్యాణి,ఓశెట్టి పైడిరాజు,నెల్లి అప్పారావు,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

అడుగడుగున గొయ్యిలు

పద్మనాభం, డిసెంబర్28,మేజర్ న్యూస్ : మండలంలో చిన్నాపురం,సత్యనారాయణపురం గ్రామల మధ్య వారదిగా ఉన్న రోడ్డు పూర్తయిన పూర్తిగా పాడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య సుమారు ఎనిమిది కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ మెటల్ రోడ్డు అడుగడుగున పెద్ద గొయ్యిలు పడ్డాయి.వీటిని చూసి ఈ రోడ్డుపై ప్రయాణం మంటే వాహనదారులు బెంబేలు చెందుతున్నారు. ఇక వర్షాకాలంలో అయితే వాహనాలు జారి వాహనదారులు ప్రమాదబారిన పడుతున్నారు. అయితే నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఈ రోడ్డువైపు పాలకులు, అధికారులు కన్నెత్తి చూడలేదంటే అతిశయోక్తి కాదు. విశాఖపట్నం జిల్లాకు చివరలో ఈ రోడ్డు ఉండడం దీనిని మర్చిపోయారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి చిన్నాపురం, సత్యనారాయణపురం గామాల మధ్య ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనులను నిత్యం కల్పించి పేదవారి ఆకలి తీర్చాలని కోరిన కూలీలు.

పద్మనాభం,డిసెంబర్28, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులను వంద రోజులే కాకుండా నిత్యం పని కల్పించి తమ ఆకలిని తీర్చాలని వికసిత్ భారత కార్యక్రమ పరిశీలికులుగా పద్మనాభం మండలం శేరీఖండం గ్రామంలో సర్పంచ్ పల్లంటి చిన్నరావు ఆధ్వర్వంలో గురువారం ఏర్పాటు చేసిన వికసిత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వ అర్థిక శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోక్యరాజును గ్రామ ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారులతో మాట్లాడించి పలు విషయాలను తెలుసుకున్నారు. అయితే దీనిపై ఆయన స్పందించి నిత్యం పనికల్పించే విషయం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళతారని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు టైలరింగ్,కొవ్వొత్తులను తయారుచేసే కేంద్రాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఈ కార్యదర్శి కార్యక్రమ నోడల అధికారిగా ఉన్న జిల్లా పరిషత్ సి.ఈ.ఒ.ఎం.పోలినాయుడును కోరారు. అనంతరం సర్పంచ్ చిన్నారావు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంను వీక్షించి నర్సాపురం సిరతల కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్.చైర్మన్ గిరిబాబు,ఎండిఒ ప్రభాకరరావు, భీమిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.రామానాయుడు, మండల బిజెపి అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

సందడిగా చతురానంద్ పుట్టినరోజు వేడుకలు

మధురవాడ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, పీఎం పాలెం శిష్టకరణాల సేవా సంఘం అధ్యక్షుడు లయన్ డొంకాడ అనిల్ కుమార్, వసంత దంపతుల కుమారుడు సాయి చతురానంద్ పుట్టినరోజు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల మధ్య గురువారం సందడిగా నిర్వహించారు. మహావిశాఖ 6 వ వార్డు పరిధి పీఎం పాలెం లో గల శిష్టకరణాల కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూషా పట్నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనిల్, వసంత దంపతులు వారి పిల్లలకు చిన్నతనం లోనే మంచి క్రమశిక్షణ, విద్యాబుద్ధులతో పాటు భగవద్గీత శ్లోకాలు నేర్పుతున్నారని అన్నారు. అనంతరం బంధువుల సమక్షంలో కేక్ కట్ చేయించి చతురానంద్ ను ఆశీర్వదించారు. కార్యక్రమంలోరాష్ట్ర శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర శిష్ట కరణ సంఘ నాయకులు శివ మాస్టారు, ఎన్ ఎం రావు గారు, జయతి గోపి పట్నాయక్, డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, దధిరావు సుభాషిని, మండవకురిటి లక్ష్మి, మధురవాడ జోన్ ఉపాధ్యక్షులు బగ్గాం అప్పలనారాయణ తదితరులు చిన్నారి సాయి చతురానంద్ ను ఆశీర్వదించి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఘనంగా జనసైనికుడు పుట్టినరోజు వేడుకలు

తగరపువలస డిసెంబర్ 28 మేజర్ న్యూస్....జనసేన సీనియర్ నాయకుడు నవిరి.రాజు ఆదర్యంలో జనసైనికుడు లోకేష్ బర్త్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నవిరి. రాజు మట్లలడుతూ... జనసేన పార్టీకి యువత అండగా ఉండటం,ప్రతి కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పుట్టినరోజు జరుపుకుంటున్న జన సైనికుడు లోకేష్ కి చాలా సమక్షంలోపుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో సైనికుల పని చేసి జనసేన టిడిపి ఉమ్మడి గెలుపు కోసం పని చేయాలని కోరారు. భీమిలి జనసేన ఇంచార్జ్ సందీప్ సహాయ సహకారులతో అందరూ ఏకమై పార్టీ గెలుపుకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ జన్మదిన వేడుకలో జనసేన సీనియర్ నాయకులు సతీష్ రామోజీ, స్వరాజ్, సతీష్ కానూరి, సురేష్,లోవరాజు, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

భీమిలి సిట్టింగ్ ఎమ్మెల్యే అవంతి చిత్రపటానికి పాలాభిషేకం

తగరపువలస డిసెంబర్ 28 మేజర్ న్యూస్.. 30 సంవత్సరాలు సమస్యగా ఉన్న స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు మార్గం, స్మశాన వాటికలో బౌండ్రి వాల్, షెడ్డు, బోరు 30 రోజుల్లో 50 లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరించిన మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు శ్రీ అవంతి శ్రీనివాస్...ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నమ్మివాని పేట గ్రామం ఏనాడు ఇటువంటి అభివృద్ధికి నోచుకోలేదని కానీ భీమిలి సిట్టింగ్ ఎమ్మెల్యేఅవంతి శ్రీనివాసరావు చొరవతో 2వ వార్డు ఒక్క నమ్మివానిపేట సచివాలయ పరిధిలోనే అక్షరాలా 3 కోట్ల 20లక్షలు. రోడ్లు కాలువలు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు.. పథకాల రూపేనా 18 కోట్ల 35 లక్షలు నేరుగా లబ్ధిదారులకు అందించారని... అటువంటి మనసున్న మహా నాయకుడిని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. జిల్లా సెక్రెటరీ జీరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 2వ వార్డు పరిధిలో 12 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, 2వ వార్డు మొత్తంగా 110 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించారని తెలిపారు. అనంతరం స్మశాన వాటికలో

వేసిన నూతన బోరును ప్రారంభించారు. అవంతి గారి చిత్రపటానికి సినియర్ నాయకులు నమ్మి మాధవరావు ఆధ్వర్యంలో గ్రామస్తులంతా పాలాభిషేకం చేశారు. జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో తమ ప్రియతమ నాయకుడు అవంతి శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామం ఇంతలా అభివృద్ధి చేసిన అవంతి శ్రీనివాసరావు గారికి రానున్న ఎన్నికల్లో తమ గ్రామ ప్రజలంతా అండగా ఉంటారని తెలిపారు.

బిఎస్ఎన్ఎల్ సలహా సభ్యులు గా శ్రీధం

.తగరపువలస డిసెంబర్ 28 మేజర్ న్యూస్:భీమిలి 1 వార్డు పంపాన శ్రీధర్ భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గానూ వివిధ పదవులు పార్టీకి నేటికీ 20 సం,,రాలుగా సేవలు అందించినందుకు బిజెపి గుర్తించి బిఎస్ఎన్ఎల్ న్యూ డిల్లీ మినిస్టరి కమ్యూనికేషన్ దినేష్ చంద్ర సలహా మండలి సలహా దారునిగా తేది 12-12-2023 ఆదేశాలు జారీ చేశారు... %ూ జ% సభ్యులుగా గుర్తించినందుకు ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను అధికారుల

దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు తీర్చతాను.... ఈ సందర్భంగా ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్ రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్,విష్ణు కుమార్ రాజు,మేడపాటి రవీంద్ర రెడ్డి,ఉప్పాడ అప్పారావు,కంటుభుక్త రామా నాయుడు కార్యకర్తల అందరికి ధన్యవాదములు తెలియజేయడమైనది. ఇట్లు పంపాన శ్రీధర్ %ూాజ% సభ్యులు

నేడు తాళ్ళవలస రూరల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

భీమునిపట్నం రూరల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ : పొలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు 11కేవీ తాళ్లవలస రూరల్ ఫీడర్ నిర్వహణ మరియు చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని చిట్టీవలస సబ్ స్టేషన్ ఏ. ఇ. బొట్టా రవి ఓ ప్రకటనలో తెలిపారు. . ఈ కింది ప్రాంతాలైన. తాళ్లవలస, ఓనుముపేట, ఎరుసుపేట, రాయణపేట, వాలండపే

టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

మాడుగుల, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మాడుగుల మండలంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందులో భాగంగా పి.పొన్నవోలు పంచాయతీలో 30 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా రామానాయుడు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం మెంబర్ మాడిసి చిన్నప్పారావు, చందాక నూకాలు, సీర ఈశ్వరరావు, రాజబాబు, సనాపతి కుమార్, ఈటి రాజు, గంటమల శ్రీను, పాము అప్పారావు, గంటమల అమ్మాజీ, గంటమల ఎర్రయ్య, ఈశ్వరమ్మ,దాదాపుగా 100 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉండూరు దేముడు, బబ్బాది తాతారావు, పొన్నవోలు సత్తిబాబు, గండిపడల సంతోష్, పవన్, వొమ్మలి సర్పంచ్ ఎస్ఎస్.నాయుడు, గాడిరాయి సర్పంచ్ జగన్నాథం, కాసుబాబు, శ్రీరామ్మూర్తి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

మాడుగుల, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే టీడీపీని గెలిపించుకోవాలని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్ అన్నారు. మాడుగులలోని బూత్ నెంబరు 28లో గురువారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

17వ రోజుకు చేరిన అంగన్వాడీలు సమ్మె

గొలుగొండ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: గొలుగొండ మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు వినూత్న రీతిలో సిఎం జగన్‌కు పోస్టు కార్డు ద్వారా తమ సమస్యలను పంపించారు. అనంతరం రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. తక్షణమే తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు సమ్మె ఆపేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి మంగతాయి, ప్రాజెక్టు అధ్యక్షులు భ్రమరాంబ, సిఐటియు నాయకులు పద్మజ, సత్యవతి, రమణమ్మ, వెంకయ్యమ్మ, సావిత్రి, లోవ పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి

గొలుగొండ, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: పేద ప్రజల అభ్యుదయానికి కృషి చేసే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసే వ్యక్తి సీఎం జగన్ అని గొలుగొండ మండల వైసిపి అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామి నాయుడు అన్నారు. గురువారం జోగుంపేటలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30 వ తేదీన శనివారం నర్సీపట్నంలో జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్రకు అధిక సంఖ్యలో మండలం నుండి పాల్గని నర్సీపట్నం జరగబోవు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ప్రభుత్వ పథకాలతో పాటు పదవుల్లో కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ వారికి పాలనలో భాగస్వామ్యం చేస్తూ పాలించే హక్కు కలగచేసారని, నర్సీపట్నం పేద ప్రజల ఆశాజ్యోతి, అందరివాడు అయిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో జరగబోవు భారీ బహిరంగ సభకు రాష్ట్రంలో నుండి అధిక సంఖ్యలో మంత్రులు పాల్గని ప్రసంగిస్తారని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పంచడ నాగరాజు, చిటకెల వరహలబాబు, వేమల సత్యనారాయణ, గొలగాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము

గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ,కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా షిరిడిసాయిబాబా కువిశేష అర్చనలు అభిషేక ములు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు.అలాగే దాతలచేఅన్నదానం కార్యక్రమమును నిర్వహించడం జరిగిం దని పేర్కొన్నారు. పూజా కార్యక్ర మాల్లో పాలొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అంద జేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

డ్వాక్రా సీఏపై ఎంపీడీవోకు ఫిర్యాదు

మాకవరపాలెం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న వెలుగు సీఏపై చర్యలు తీసుకోవాలని మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన డ్వాక్రా సభ్యులు గురువారం మాకవరపాలెం ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సీతామహాలక్ష్మికి ఫిర్యాదు చేశారు. రుణాల మంజూరు సమయంలో నగదు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల వెంట రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల దొరబాబు ఉన్నారు.

అతివలకు ఆసరా పంపిణీకి చురుగ్గా బయోమెట్రిక్

- త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

- సీసీలు చందన తిరుపతి రావు తదితరులు వెల్లడి

గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మహిళలను ఆర్థికం గా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం పగడ్బం దీగా అమలు చేస్తున్న పలు పథకాల్లో భాగంగా నాలుగవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకంకు సంబంధించి గ్రామాల్లో వివోఏలు బయోమెట్రిక్ త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకంకు మహిళా సంఘాలకు ప్రభుత్వం త్వరలోనే వైయస్సార్ ఆసరా నగదును మహిళా సంఘాల కు జమ చేయనున్న నేపథ్యంలో గ్రామాల్లోని వివోఏలు ఈ మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన బయోమెట్రిక్ ను త్వరితగతిన పూర్తి చేయాలని మండల వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు సీసీలు చందాన తిరుపతిరావు తది తరులు తెలియజేశారు. మహిళా సంఘాలకు బ్యాం కుల్లో ఉన్నరుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా పథకం ద్వారా ప్రస్తుతం నాలుగ వ విడత నగదును జమచే యనున్నారు.

కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి అయ్యన్న

మాకవరపాలెం, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. మండలంలోని రాచపల్లి కామేశ్వరమ్మ ఆలయం వద్ద రుత్తల వరహాలు, లక్ష్మి దంపతులు సుమారు రూ.15 లక్షల సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించారు. దీనిని అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆర్.వై.పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు, శేషు కుమార్, నందకిషోర్, జయబాబు, చిరంజీవి, జెడ్.గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, సిద్దాబత్తుల శ్రీను, కోసూరు శ్రీను, జోగిపాత్రుడు, దుంగల నారాయణరావు, రొంగల రాజబాబు, గిరి, మాజీ సర్పంచులు ఎంపీటీసీ పాల్గొన్నారు.

25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ లో ఉచిత వైద్యం

కార్డులు పంపిణీ చేసిన ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకానికి సంబం ధించి ప్రభుత్వం నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గిరడపల్లి పైడితల్లి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ ఇంతవరకు ఐదులక్షల రూపాయలు వరకు ఉన్న ఆరోగ్యశ్రీ పథకంను 25 లక్షల రూపాయలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచ డం పెంచడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆరోగ్యశ్రీ పథకంలో 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం చేయించు కోవచ్చని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీ పథకంలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులతోపాటు హైదరా బాదు,బెంగుళూరు,చెన్నై వంటి ఇతర రాష్ట్రాలలో సైతం కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయాంసూప రింటెండెంట్ నాలి అర్జున రావు, పెద్దూరు పంచాయతీ కార్యదర్శి బిడ్డిక సుభద్ర, సిబ్బంది గులిపల్లి ప్రవీణ్ కుమార్,గుంట్రేడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్ రామిశెట్టి, నిర్మల,గంట రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

17వ రోజుకు చేరుకున్న 'అంగన్వాడీ'ల సమ్మె

- 'వంటావార్పు' కార్యక్రమంతో నిరసన

- సమస్యలుపరిష్కరిం చేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కా రం కొరుతూ అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు చేపట్టిన సమ్మె కార్యక్రమం 17వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని సమ్మెశిబిరం వద్ద పోస్ట్ కార్డు కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు చింతాడ గౌరమ్మ, మర్రాపు సావిత్రి తదితరులు మాట్లా డుతూఅంగ న్వాడీల సమ స్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరి ష్కారం చేయాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచా లని, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేసినా వెనక్కి తగ్గేదేలేదని హెచ్చరిం చారు.ఈకార్యక్రమంలో మండ లంలోని అంగన్వాడీలు, హెల్పర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాబు తోటే భవిష్యత్తు గ్యారెంటీ



వజ్రపు కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలం అమలపాడు పంచాయతీ లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి గౌతు శిరీష గారి ఆదేశాల మేరకు #BhavishyathukuGuarantee భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ని ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది.బాబు తోనే మన భవిష్యత్ మన రాష్ట్ర భవిషత్ ఆధారపడి ఉందని ,రానున్న రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను ఈ వైసీపీ ప్రభుత్వం సర్వ నాశనం చేసి భ్రష్టు పట్టించిందని కాబట్టి రానున్న రోజుల్లో తెదేపా అధికారం లోకి వస్తుందని అందరూ తెదేపా కే పట్టం కట్టాలని తెదేపా సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పుచ్చ ఈశ్వరరావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దున్న షణ్ముఖ రావు గారు,ప్రధాన కార్యదర్శి కర్ని రమణ,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు పాపారావు గారు, చింత నారాయణ, కారాడ సన్యాసి, దండు జోగారావు, వినయ్,దున్న కృష్ణమూర్తి, దివాకర్, దున్న రామినాయుడు, లింగరాజు, కర్ని నారాయణ, బేబీ రావు,ఎమ్మెల్యే, ఉమాపతి కోదండ ధర్మారావు తదితరులు తెలుగు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారిపనులకు భూమి పూజ

వజ్రపు కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈరోజు ఉదయం గరుడ భద్ర పంచాయతీ పరిధిలో ఉన్న మర్రిపాడు గ్రామానికి ఆనుకొని ఉన్న వెంకయ్య చెరువు గోర్జి నుండి కోనేరు చెరువు వరకు గల రహదారి పనులు గరుడ భద్ర పంచాయతీ సర్పంచ్ శ్రీమతి గూడ గిరిజ ఈశ్వరరావు చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభం జరిగాయి. సర్పంచ్ గారు మాట్లాడుతూ ఈ రహదారి బాగుచేస్తే చాలా మంది రైతులకు, పశువులు పెంపకం దారులకు ఉపయోగకరంగా ఉంటు ంది అని, స్థానిక మంత్రి డాక్టరు సీదిరి.అప్పలరాజు గారి చొరవతో పంచాయతీ అన్నీ రహదారులు బాగుచేసుకొని రైతులు సంతోషిస్తున్నారు అందుకు మా మంత్రి గారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిజేస్తూ వేతనదారులు అధికా రులు ఇచ్చిన కొలతలు ప్రకారం చేసుకుంటే మంచి వేతనం లభిస్తుంది అని కోరా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ ఎం పార్వతి గారు,ఫీల్డ్ అసిస్టెంట్ ఎ.జ గన్నాథ ముని, ఎం.చందు, ఆర్.పాపారావు, ఎస్.సిమ్మయ్య, కే.వాసుదేవ్, మేటు లు జి. హైమ, కే.నీలవేణి, కే.హేమలత లతో పాటు ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

జగన్ గెలిపించింది మేమే ఓడిస్తా మేమే!

వజ్రపు కొత్తూరు, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: సుమారు 15 రోజులు నుండి మేము న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి మొరపెట్టుకుంటూ చేస్తున్నటువంటి ఆందోళనకు ప్రభుత్వం ఇటువంటి స్పందన కనిపించకుండా మా సమస్యను పక్కదారి పట్టి మొండివైఖరివి అవలంబిస్తుంది గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు మా సమస్యను పరిష్కరించకుండా మాపై అణచివేత గుర్రాలతో కుమ్ములాడుస్తూ పోలీస్ దాడిని ఇప్పటివరకు ఈ రాష్ట్ర చరిత్రలోమరొకటి లేదు దాని ఫలితమే గత ఎలక్షన్లో ఓటమి నీ పొందారు మళ్లీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న. మళ్లీ ప్రస్తుతం మా సమస్యలు పరిష్కరించండి అని శాంతియుతంగా ఆందోళన ద్వారా విన్నవించినప్పటికీ ఈ ప్రభుత్వం మా సమస్యను పరిష్కారం చేయకుండా పక్కదారి పట్టిస్తుంది సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎలక్షన్ లో చంద్రబాబు నాయుడు పట్టిన గతి జగన్ కి పడుతుంది అని నియోజకవర్గ లోని వజ్ర కొత్తూరు మందసపలాస మండల ఈ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తోటపల్లి కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేయాలి

టిడిపినాయకులుమధు, పురుషోత్తమునాయుడు, రాంబాబు, విజయవాంకుసంలు డిమాండ్

గరుగుబిల్లి, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: తోటపల్లి ప్రాజెక్టు నుంచి పాత కుడి,ఎడమ,కాలు వల ద్వారా రబీసీజన్లో ఆరు తడి పంటలు పండించుకునేందుకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని తెలుగుదే శం పార్టీనాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కేన మధుసూదనరావు, మర్రాపు పురుషోత్తమునా యుడు,అంబటి తవిటినాయు డు, (రాంబాబు) ముదిలి బాబు విజయవాంకుసంలు మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు.తోటపల్లి పాత కుడి,ఎడమ కాలువల ద్వారా గత నాలుగు సంవత్సరముల నుండి సాగునీరు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నా రన్నారు. ఆధునికీకరణ పనులు పేరు చెప్పి పనులు ప్రారంభిస్తామని చెప్పడమే గాని పనిచేసిన దాఖలాలు లేవన్నారు. గత నాలుగు సంవత్సంముల రైతును మోసం చేసుకుంటూ వస్తున్నారు. ప్రాజెక్టులోఉన్న నీరును సముద్రం పాలు చేస్తున్నారు తప్ప, నీటిని విడుదల చేయడం మానేసి రైతులను మోసం చేస్తున్నార న్నారు.ఈమేరకు గత స్పందనలో తెలుగుదేశం పార్టీ తరఫున తక్షణమే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఆరుతడి పంటలకు నీరు విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఏ విధమైన చర్యలు చేపట్ట లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల30వతేదీన ఉదయం పదిన్నర గంటలకు ఖడ్గవలస కూడలిలో రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టేం దుకు నిర్ణయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్ణయం ప్రకారము నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్ర మానికి మాజీ మంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజు తోపా టు,కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి తోయక జగదీశ్వరి హాజరు కానున్నా రని మధుసూదనరావు తెలిపా రు. మండలంలోని పాత కుడి,ఎడమ కాలువలకు సంబంధించిన రైతులు, తెలుగు దేశంపార్టీ నాయ కులు,కార్య కర్తలు పాల్గొని ఈనిరసన కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వివిధ కులాల సంఘాల నాయకులు

విజయనగరం టౌన్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: వివిధ కుల సంఘాల నాయ కులు సుమారు 300 కుటుంబాల వారు, అదేవిధంగా విజయనగరం పట్టణం 26వ వార్డుకు చెందిన ముక్కముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ పూస పాటి అదితి గజపతి రాజు సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బిసిలకు రాజ్యాధికారం తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ యేనని, ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడా లంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ తెలుగు దేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారందరి కీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రసాదుల కనక మహాలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నరసింగ రావు, ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ మీట్స్ లో పతకాలు సాధించిన పోలీసులు

అభినందించిన విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం క్రైమ్, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాలోని రామాయపట్నంలో డిశంబరు 24, 25 తేదీల్లో నిర్వహించిన 43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ - 2023 పతకాలు సాధించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. దీపిక డిసెంబరు 28న జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన పోలీసు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది జిల్లా ఎస్పీని పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, వారిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకం గా అభినందించి, వారి క్రీడా స్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - క్రీడల పట్ల అసక్తి కలిగిన వారికి వయస్సుతో పని లేదని, క్రీడల పట్ల ఆసక్తి, సాధనతో నేడు మాస్టర్స్ అథ్లెటిక్ మీట్లో పాల్గొని పతకాలు సాధించిన పోలీసు ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు నిరూపించారన్నారు. జిల్లా పోలీసు శాఖలో ఎఎస్ఐ, కానిస్టేబులుగా పనిచేస్తున్న త్రినాథరావు, వెంకటేశ్వరావు మరియు రిటైర్డ్ హెడ్ కానిస్టేబుళ్ళు శంకరరావు, దుర్గారావులు క్రీడల పట్ల ఎంతో ఆసక్తితో సాధన చేసి, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని, వారి క్రీడా స్ఫూర్తి యువతకు ఆదర్శనీయమన్నారు. ప్రకాశం జిల్లాలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023లో పాల్గొన్న విజయనగరం రూరల్ పోలీసు స్టేషనులో పని చేస్తున్న ఎఎఎస్ ఆల్తి త్రినాథరావు 55o విభాగంలో షాట్పుట్, లాంగంప్, ట్రిపుల్ జంప్, 4ఐ100 మీటర్లు రిలే పరుగులో నాలుగు రజత పతకాలు, (45o విభాగం)లో పాల్గొన్న ఎఆర్ కానిస్టేబుల్ నడిపేన వెంకటేశ్వరరావు 800 మీటర్లు, 1500 మీటర్లు, 5 కిలోమీటర్లు పరుగులో మూడు బంగారు పతకాలు, 4100 మీటర్లు రిలే పరుగులో కాంస్య పతకం, (70o విభాగం)లో పాల్గొన్న రిటైర్డ్ ఎఆర్ హెడ్కానిస్టేబుల్ మజ్జి శంకరరావు 5 కిలోమీటర్లు నడక పోటీలో బంగారు పతకం, 100 మీటర్లు పరుగు, షాట్పుట్లో రెండు కాంస్య పతకాలు, (75o విభాగం)లో పాల్గొన్న రిటైర్డ్ హెడ్కానిస్టేబులు జక్కం దుర్గారావు హేమర్ త్రో పోటీలో బంగారు పతకం, డిస్క్ లో కాంస్య పతకం సాధించారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన ఎఎస్ఐ త్రినాథరావు, ఎఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుళ్ళు మజ్జి శంకరరావు, జక్కం దుర్గారావులను విజయనగరం రూరల్ సిఐ టివి తిరుపతిరావు, ఆర్ఎస్ఐ టి. శ్రీనివాస రావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రూరల్ సిఐ టివి తిరుపతిరావు, ఆర్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

31న పశు సంవర్ధకశాఖ సహాయకుల పరీక్ష

పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి : డిఆర్ఓ అనిత

విజయనగరం బ్యూరో, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్: ఈ నెల 31న నిర్వహించే పశు సంవర్ధకశాఖ సహాయకుల నియామక రాత పరీక్షకు పకడ్బం ధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్డి అనిత కోరారు. పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, 31వ తేదీ ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు 8 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 13 ఖాళీలకు గాను సుమారు 1120 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని, ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చీఫ్ సూపరింటిండెంట్‌లుగా స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. పరిక్ష పూర్తిగా ఆన్లైన్ విధానంలో జరుగుతుందని, అభ్యర్థులు తప్పనిసరిగా తమ బయోమెట్రిక్ నమోదు చేయాలని సూచించారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డులను తీసుకురావాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్‌తో సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షానంతరం రఫ్ షీట్లను కూడా ఇన్విజిలేటర్లకు అందజేయాలని సూచించారు. అవసరమైన వారికి నిబంధనలకు అనుగుణంగా స్క్రైబ్‌లను అనుమతిస్తామని చెప్పారు. పరీక్షా కేంద్రాలవద్ద తగిన పోలీసు బందోబస్తు, ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని